RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 251 పేజీలు - 08 ఆదివారం 03 ఆగస్టు 2025



## శ్రీవారిని దర్శించుకున్న కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ

**తొలి అక్షరం/తిరుమల, ఆగస్టు 02:** కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ శనివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. శుక్రవారం రాత్రి తిరుమలకు చేరుకున్న ఆయన గాయత్రి నిలయంలో బస చేశారు. ఉదయం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో కుటుంబ సమేతంగా స్వామివారి సేవలో పాల్గొన్నారు. తితిదే అదనపు ఈవో వెంకయ్య చౌదరి కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేశారు. ఆలయంలోకి వెళ్లి, స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లిం చారు. దర్శనం రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి మంత్రికి తీర్థప్ర సాదాలు అందజేశారు. టిటిడి బోర్డు సభ్యుడు భాను ప్రకాశ్ రెడ్డి దగ్గరుండి దర్శనం చేయించారు.



సామాజిక న్యాయం కాంగ్రెస్‌కే సాధ్యం

దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన పార్టీ కాంగ్రెస్

పదవులను త్యాగం చేసిన ఘనత సోనియాది

రాహుల్‌ను ప్రధానిని చేస్తామని తెలంగాణ పక్షాన హామీ

75 ఏళ్ల నిబంధన పెట్టినా పదవి వదలని నేత మోడీ

మోడీని గద్దెదించడం కేవలం రాహుల్‌కు మాత్రమే సాధ్యం

కాంగ్రెస్ న్యాయ సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి

### దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం

# కృషి

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఆగస్ట్2:** దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి చేస్తున్న పార్టీ కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వచ్చే ఎన్నికల్లో రాహుల్‌ను ప్రధానిని చేయడమే లక్ష్యమని అన్నారు. దిల్లీలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ వార్షిక న్యాయ సదస్సులో ఆయన మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ అని.. భాజపా, భారత రాష్ట్ర సమితి, జేడీ, బీజేడీ, ఆర్‌జేడీ.. ఏ పార్టీ అయినా స్వాతంత్ర్యం తర్వాతే వచ్చాయని తెలిపారు. ఇతర పార్టీలు ఎన్నికల్లో గెలిస్తే కుర్చీలో, ఓడితే ఇంట్లో కూర్చుంటాయి. ఎన్నికల్లో ఓడినా,గెలిచినా ప్రజల మధ్యే ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అన్నారు. మోదీ నేతృత్వంలో రాజ్యాంగం ప్రమాదంలో ఉందని,11 ఏళ్లుగా సామాజిక న్యాయం కోసం ఆలోచించ ట్లేదని అన్నారు. వక్ర మార్గంలో ఉన్న నేతలను రెండు చెంపదెబ్బలు కొట్టయినా దారిలోకి తెచ్చేందుకు కాంగ్రెస్ కృషి చేస్తోంది. మా పార్టీ దేశానికి ఏం చేసిందని విమర్శిస్తున్నారు. 140 ఏళ్ల క్రితం దేశ ప్రజల స్వాతంత్ర్యం కోసం కదం తొక్కింది. ఆంగ్లేయులను ఓడించింది. మిగతా2లో...

# దృఢ సంకల్పానికి పిఎం కిసాన్ సమ్మాన్ నిధే నిదర్శనం

### 20వ విడత కిసాన్ సమ్మాన్ నిధి విడుదల

### వారణాసి పర్యటనలో ప్రారంభించిన ప్రధాని మోడీ



**తొలి అక్షరం/వారణాసి, ఆగస్టు 02:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వారణాసి నుంచి పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన 20వ విడత మొత్తాన్ని విడుదల చేశారు. సేవాపురిలోని బనౌలిలో జరిగిన కార్యక్రమంలో ఈ విడతను అధికారికంగా విడుదల చేశారు. ఈసారి దేశవ్యాప్తంగా 9.7 కోట్ల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా రూ.20,000 కోట్లు మిగతా2లో...

# బనకచర్లపై లోకేశ్‌వి అవగాహన లేని మాటలు

మిగులు జలాల గురించి అప్పుడే ఎలా తేలుస్తారు

కెటిఆర్‌తో రహస్య భేటీ తరవాతనే తెరపైకి బనకచర్ల

డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క సంచలన వ్యాఖ్యలు




# లోక్‌సభ ఎన్నికల్లో భారీ రిగ్గింగ్

బిజెపికి అనుకూలంగా ఎన్నికల సంఘం పనితీరు

దాని ఆధారాలు తమవద్ద ఉన్నాయి

తాము అధికారంలోకి వచ్చాక దేనినీ వదలం

అధికారులు రిటైర్ అయినా పట్టుకుని శిక్షిస్తాం

కాంగ్రెస్ న్యాయ సమీక్ష సదస్సులో రాహుల్



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఆగస్ట్2:** మొన్నటిలోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని, దానికి సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వార్షిక న్యాయ సదస్సులో పాల్గొని ఆయన మాట్లాడారు. భారత దేశంలో ఎన్నికల సంఘం న్యాయ సమ్మతంగా పనిచేయడం లేదని ఆయన ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికలను రిగ్గింగ్ చేయవద్దు అని, 2024 లోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని రాహుల్ తెలిపారు. ఆ రిగ్గింగ్‌కు చెందిన డేటా, డాక్యుమెంట్లు- తమ వద్ద ఉన్నాయన్నారు. దీన్ని మేం నిరూపిస్తామని, ఆ డేటా ఇప్పుడు ఉందని రాహుల్ పేర్కొన్నారు.ఓ లోక్‌సభ నియోజక వర్గానికి చెందిన అధ్యయనాన్ని ఆయన వెల్లడించారు.

మిగతా2లో...

# ఉప ఎన్నికలకు బిఆర్ఎస్ శ్రేణులు సిద్ధమవ్వాలి:కెసిఆర్




**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు 02:** పార్టీ ఫిరాయించిన ఎంఎల్‌ఎల నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు ఖాయం అని, ఇప్పటి నుంచే ఎన్నికలకు సన్నద్ధమవ్వాలని బిఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖర్‌రావు పార్టీ శ్రేణలకు దిశానిర్ధేశం చేశారు. శనివారం ఎర్రవెల్లిలోని నివాసంలో కెసిఆర్ పార్టీ ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. మిగతా2లో...

# కాళేశ్వరం కేసులో కెసిఆర్ పక్కా దోషి

కమిషన్ విచారణలో అదే తేలింది సొంత లాభం కోసం లక్షకోట్లు వృధా చేసిన కెసిఆర్

అందుకు మూల్యం చెల్లించక తప్పదు: పిసిసి చీఫ్



**తొలి అక్షరం/సంగారెడ్డి, ఆగస్టు 02:** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ షాకింగ్ కామెంట్స్ చేశారు. కేసీఆర్ దోషి అని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ చెప్పిందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్షల కోట్ల రూపాయలు వృథా చేసి తెలంగాణను కేసీఆర్ అప్పులపాలు చేశారని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తేల్చి చెప్పిందని అన్నారు. ఇంజనీర్లు చెప్పింది కేసీఆర్ వినకుండా తన సొంత లాభం మాత్రమే చూసుకున్నారని విమర్శించారు. పాదయాత్రలో భాగంగా శనివారం మిగతా2లో...

# ఢిల్లీకి 50 పర్యటనలు... జీరో ప్రయోజనం: కెటిఆర్



**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు 02:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన వల్ల తెలంగాణకు ప్రయోజనం శూన్యంగా ఉందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శించారు. కెటిఆర్ తన ట్విట్టర్‌లో ట్వీట్ చేశారు. గత 20 నెలల్లో సిఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి 50 సార్లు వెళ్లారని, తెలంగాణకు మాత్రం ప్రయోజనం లేదని చురకలంటించారు. ప్రతి ఢిల్లీ పర్యటనలో తెలంగాణకు ద్రోహం చేయడంతో వెన్నుపోటు పొడుస్తున్నారని, మిగతా2లో...

# బిసి రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ డ్రామాలు




- 42శాతం రిజర్వేషన్లు అమలు చేసి చూపాలి
- కామారెడ్డి డిక్లరేషన్‌కు ఎందుకు కట్టుబడలేదు ముస్లిం రిజర్వేషన్లతో బిసిల కోటాకు గండి
- కేంద్రం, బిజెపిలపై నెపం నెట్టి తప్పించుకునే యత్నం ఎంతమంది బిసిలకు పదవులు కట్టబెట్టారో చెప్పాలి
- ఇందిరాపార్క్ వద్ద సభలో బిజెపి నేతల డిమాండ్

**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు 02:** రిజర్వేషన్‌లు అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం, బీజేపీపై బట్టకాల్చి మీద వేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తున్నదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఇది బీసీ రిజర్వేషన్ల కోసం కాదని.. ముస్లింలకు మేలు చేసేదని విమర్శించారు. గతంలో 34 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన రాష్ట్రం తెలంగాణ అని ఉద్ఘాటించారు. ఇందిరాపార్క్ వద్ద జరిగిన ధర్నాలో కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ సీఎంపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో వందరోజుల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని మిగతా2లో...

# మంత్రి కొండా సురేఖకు నాంపల్లి కోర్టు షాక్

- కెటిఆర్ పరువునష్టం కేసులో క్రిమినల్ కేసు నమోదుకు ఆదేశం



## శ్రీశైలానికి కొనసాగుతున్న వరద.. సాగర్ వైపు కృష్ణమ్మ ఉరకలు..!

**తొలి అక్షరం/శ్రీశైలం,ఆగస్టు 02:** ఎగువ ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతున్నది. ప్రస్తుతం జలాశయానికి 1,88,021 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుంది. జూరాల ప్రాజెక్టు స్పిల్ వే నుంచి 1,39,132 క్యూసెక్కులు, పవర్ హౌస్ నుంచి మరో 25,843 మిగతా2లో...

# దృఢ సంకల్పానికి పిఎం కిసాన్ సమ్మాన్ నిధే నిదర్శనం

(మొదటి పేజీ తరువాయి)

బదిలీ అయ్యాయి. ఈ పథకం ద్వారా రైతులకు ఏడాదికి మూడు విడతల్లో రూ.6,000 ఆర్థిక సాయం అందు తుంది. అంటే, ఒక్కో విడతలో రూ.2,000 చొప్పున నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకి జమ అవుతాయి. అంతకుముందు, జూన్ 18, 2024న, ప్రధానమంత్రి మోదీ నుంచి రూ.9.26 కోట్ల మంది రైతుల ఖాతాలకు సమ్మాన్ నిధిని రిలీజ్ చేశారు. వారణాసి పర్య టనలో భాగంగా మోదీ దాదాపు రూ.2,200 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించడంతోపాటు– శంకుస్థాపన చేశారు. వీటిలో రోడ్లు, ఆసుపత్రులు, స్కూళ్లు సహా రకరకాల మౌలిక సదుపాయాలు ఉన్నాయి. ఈ ప్రాజెక్టులు వారణాసి ప్రజల జీవితాలను మరింత మెరుగుపరుచనున్నాయి. ఈ అభివృద్ధి ప్రాజెక్టులు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలను కూడా పెంచబోతున్నాయని తెలిపారు. ఇలాంటి ప్రాజెక్టులు రైతుల జీవితాలు, గ్రామీణ భారతాన్ని మరింత బలోపేతం చేస్తాయన్నారు. ఈ కర్యక్రమంలో సిఎం యోగి తదితరులు పాల్గొన్నారు.

# ఉప ఎన్నికలకు బిఆర్ఎస్ శ్రేణులు సిద్ధమవ్వాలి:కెసిఆర్

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయాలు, ఎన్నికలు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కెసిఆర్ మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించేందుకు బిఆర్ఎస్ శ్రేణులు గట్టిగా కృషి చేయాలన్నారు. బనకచర్ల ప్రాజెక్టును నిర్మించి తీరుతామని ఎపి సిఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ చేసిన వ్యాఖ్యలపై సిఎం రేవంత్ మౌనంగా ఉండటాన్ని ఎండగట్టాలని కెసిఆర్ పేర్కొన్నారు.

# కాళేశ్వరం కేసులో కెసిఆర్ పక్కా దోషి

(మొదటి పేజీ తరువాయి)

ఆందోలు మండలం సంగుపేటలోని ఓ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి దామోదర రాజనర్సింహ, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. తనకి ఇష్టం ఉన్న చోట కాళేశ్వరం ప్రాజెక్టు కట్టాలని కేసీఆర్ ఆదేశాలు ఇచ్చారని చెప్పుకొచ్చారు. రెండే పిల్లర్లు కుంగాయని బీఆర్ఎస్ నేతలు అంటున్నారని...ఇది సామా న్య విషయమా..? అని ప్రశ్నించారు. ఫార్ములా ఈ కారు రేస్‌లో మాజీ మంత్రి కేటీఆర్ అవినీతికి పాల్పడలేదా..? అని నిలదీశారు. ప్రభుత్వ సొమ్ము తిన్న వాళ్లు కక్కక తప్పదని మహేష్ కుమార్ గౌడ్ హెచ్చరించారు. మాజీ సిఎం కెసిఆర్ సొంత లాభం మాత్రమే చూసుకున్నారని తెలిపారు. కెసిఆర్ దోషి అని కాళేశ్వరం కమిషన్ తేల్చిందని అన్నారు. ఇతర పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకున్న నియోజక వర్గాల్లో ఇబ్బందులు ఉన్నాయని, ప్రతిపక్షాల కుట్రల వల్ల వేరే పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకున్నామని తెలియజేశారు. కాంగ్రెస్‌లో గ్రూపులు సహజం.. పార్టీలో గ్రూపులు ఉండాలని, ఎన్నికల సమయానికి అందరూ పార్టీ కోసం పోరాడాలని సూచించారు. గ్రూపుల వల్ల నష్టం జరగకుండా చూసుకునే బాధ్యత తమది అని హామీ ఇచ్చారు. కెసిఆర్ కుటుంబం అబద్ధాల పుట్టని, బిఆర్ఎస్ చేతగానితనం వల్ల బనకచర్ల ప్రాజెక్టుకు ఎపి ప్రభుత్వం సిద్ధమైందని మండిపడ్డారు. తమ ఫిర్యాదు వల్లే బనకచర్ల ప్రాజెక్టు పనులు ఆగాయని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# ఢిల్లీకి 50 పర్యటనలు... జీరో ప్రయోజనం: కెటిఆర్

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్ గురువు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృష్ణా నది నీటి హక్కులు దారాదత్తం చేశారని కెటిఆర్ మండిపడ్డారు. తెలంగాణ సొమ్మును ఢిల్లీ పెద్దలకు పంచి పెడుతున్నారని దుయ్యబట్టారు. ఢిల్లీ నుంచి తిరిగి తెలంగాణకు ఒక్క రూపాయి కూడా తీసుకరావడం లేదని రేవంత్‌పై కెటిఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ వైఖరిని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో అఖిల భారత్ కాంగ్రెస్ కమిటీ చెందిన న్యాయ వనరులు, ఆర్‌జిఐ విభాగం నిర్వహించే వార్షిక సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి పాల్గొనేందుకు శు క్రవారం సాయంత్రం శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఢిల్లీకి వెళ్లిన విషయం విధితమే.

# మంత్రి కొండా సురేఖకు నాంపల్లి కోర్టు షాక్

**● కెటిఆర్ పరువునష్టం కేసులో క్రిమినల్ కేసు నమోదుకు ఆదేశం**




**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు 02:** మంత్రి కొండా సురేఖా నాంపల్లి కోర్టు బిగ్ షాకిచ్చింది. మంత్రిపై కేసు నమోదు చేయాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్.. తనపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ మంత్రి కొండా సురేఖపై పరువునష్టం దావా వేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో కెటిఆర్ తరుపు న్యాయవాది వాదనలతో ఏకీభవించిన నాంపల్లి కోర్టు.. మంత్రి కొండా సురేఖపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఆదేశించింది. ఈ నెల 21లోపు క్రిమినల్ కేసు నమోదు చేసి.. మంత్రికి నోటీసులు ఇవ్వాలని పేర్కొంది. గతంలో మంత్రిగా ఉన్న సమయంలో కెటిఆర్ ఫోన్ ట్యాపింగ్ చేశారని.. అక్కినేని నాగచైతన్య–సమంత విడిపోవడానికి కెటిఆరే కారణం అంటూ సురేఖ సంచలన ఆరోపణలు చేశారు.

# శ్రీశైలానికి కొనసాగుతున్న వరద.. సాగర్ వైపు కృష్ణమ్మ ఉరకలు..!

(మొదటి పేజీ తరువాయి)

క్యూసెక్కులు శ్రీశైలానికి వస్తున్నది. అలాగే, సుంకేశుల నుంచి 23,043 క్యూసెక్కులు వచ్చి చేరుతున్నది. దాంతో శ్రీశైలం రిజర్వాయర్ నుంచి 2,69,321 క్యూసెక్కుల వరద నుంచి సాగర్‌కు విడుదల చేస్తున్నారు. ఏడు గేట్లను పది అడుగుల మేర ఎత్తి దిగువకు వదులుతున్నారు. విద్యుత్ ఉత్పత్తి ద్వారా మరో 66,102 క్యూసెక్కులు దిగువకు వెళ్తోంది. కుడి గట్టు పవర్ హౌస్ ద్వారా 30,787 క్యూసెక్కులు, ఎడమగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు విడుదలవుతోంది. శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 882.20 అడుగుల మేర నీరుంది. జలాశయం నీటి నిల్వ సామర్థ్యం 215.8070 టీసీఎంసీలు కాగా.. ప్రస్తుతం 200.1971 టీఎంసీల మేర నీరుంది.



# దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి

(మొదటి పేజీ తరువాయి)

భారత్ నుంచి ఉగ్రవాదులను పారద్రోలేందుకు ఇందిరాగాంధీ కృషి చేశారు. దేశం కోసం ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ అమరులయ్యారు. యూపీఏ–1 సమయంలో సోనియాగాంధీ ప్రధాని కావాలని అందరూ కోరారు. కానీ, ప్రధాని పదవిని ఆమె త్యాగం చేశారు. 2004లోనే రాహుల్‌గాంధీ కేంద్ర మంత్రి అయ్యేవారు. ఆయన కోరుకుంటే 2009లోనే ప్రధాని అయ్యేవారు. కానీ ప్రధాని, కేంద్ర మంత్రి పదవులు పార్టీ సీనియర్ నేతలకు ఇచ్చారు. కార్యకర్తగానే ప్రజల కోసం రాహుల్‌గాంధీ పనిచేశారు. సామాజిక న్యాయం కోసం 25 ఏళ్లుగా పోరాడుతు న్నారు. మరోవైపు నరేంద్ర మోదీ 25 ఏళ్లుగా కుర్చీ వదలట్లేదు. 2001లో సీఎం అయిననప్పటి నుంచి ఆయన కుర్చీలోనే ఉన్నారు. భాజపా సంఘ్ పరివార్ మోదీని తప్పించేందుకు ప్రయత్నించింది. కానీ అందుకు ఆయన రాజీ పడలేదు. 75 ఏళ్లు దాటిన వ్యక్తులు కుర్చీ వీడాలని మోహన్ భగవత్ చెప్పారు. కానీ 75 ఏళ్లు దాటినా.. మోదీ అందుకు సిద్ధంగా లేదు. ఇదే నిబంధనతో అద్వాణీ, మనోహర్ జోషిని తప్పించారు. మోదీని సీఎం పదవి నుంచి తప్పించేందుకు గతంలో వాజ్‌పేయీ, ప్రధాని పదవి నుంచి తప్పించేందుకు మోహన్ భాగవత్ ప్రయత్నించారు. ఆయన్ను తప్పించడం వారి వల్ల కాలేదు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో మోదీకి వ్యతిరేకంగా రాహుల్‌గాంధీ పోరాటం విజయవంతం కాబోతుందని అన్నారు. దేశంలో సామాజిక న్యాయం, దళితులు, ఆదివాసీల సంక్షేమం కోసం కృషి చేసింది కాంగ్రెస్ పార్టీ అని, రేవంత్ రెడ్డి కొనియాడారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో రాజ్యాంగం ప్రమాదంలో ఉందని, 11 ఏళ్లుగా సామాజిక న్యాయం కోసం ఆలోచించడంలేదని, దేశానికి మార్గదర్శనం కోసం మనుసింఘ్వీ నేతృత్వంలో సదస్సు నిర్వహించడం గొప్పవిషయమన్నారు. సామాజిక న్యాయాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కార్యాచరణ చేస్తున్నామన్నారు. తెలంగాణ ప్రజల పక్షాన చెబుతున్నా.. రాహుల్ గాంధీని భారత ప్రధానిని చేసి తీరుతామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో దేశానికి ప్రధాని అయ్యే ఛాన్స్ వచ్చిన రాహుల్ గాంధీ వదులుకున్నారని.. కానీ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుంది రాహుల్ గాంధీ దేశ ప్రధాని అవుతారని జోస్యం చెప్పారు. మోడీని ప్రధాని గద్దె మీద నుంచి కిందకు దించడం ఒక్క రాహుల్ గాంధీకే సాధ్యమన్నారు. మోడీని తరిమికొట్టి భారత రాజ్యాంగాన్ని రక్షిస్తామని పేర్కొన్నారు. మోడీని ఓడిస్తాం.. భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటామన్నారు. మాది ఎప్పటికీ ప్రజల పక్షమేనన్నారు. పాకిస్థాన్ ను ఇందిరా గాంధీ రెండు ముక్కలు చేశారు. తీవ్రవాదంపై పోరాటం చేసి దేశం కోసం ప్రాణత్యాగం చేసిన గొప్ప వ్యక్తులు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ అని కొనియాడారు.

# లోక్‌సభ ఎన్నికల్లో భారీ రిగ్గింగ్

(మొదటి పేజీ తరువాయి)

ఆ నియోజకవర్గంలో ఉన్న 6.5 లక్షల ఓటర్లలో 1.5 లక్షల ఓట్లు నకిలీ అని పేర్కొన్నారు. అలా ఫ్రాడ్ చేసి బీజేపీ అధికారంలోకి వచ్చిందని, 15 లేదా 20 సీట్లు తగ్గి ఉంటే, అప్పుడు మోదీ ప్రధాని అయ్యేవారు కాదని రాహుల్ అన్నారు. ఇండియాలో ఎన్నికల సంఘం చచ్చిపోయిందని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల్లో రాజస్థాన్, మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఒక్క సీటు– గెలవలేదని, నాకు ఆశ్చర్యం వేసిం దని, ఎప్పుడైనా ఎన్నికల అవకతవకల గురించి మాట్లా డితే ఆధారాలు అడుగుతున్నారని రాహుల్ అన్నారు. అయితే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వేళ ఆ మార్పు కనిపించిందని, లోక్‌సభకు.. విధానసభకు ఎన్నికల జరిగిన సమయంలో కొత్తగా కోటి ఓటర్లు జత కలిశారని, దాంట్లో ఎక్కువ శాతం ఓట్లు బీజేపీకి వెళ్లాయని, అందుకే తన వద్ద ఆధారాలు ఉన్నట్లు చెబుతున్నాని రాహుల్ పేర్కొన్నారు. ఈ క్రమంలో మరోమారు భారత ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ రాహుల్ గాంధీమరోసారి విరుచుకుపడ్డారు. దేశంలో ఎన్నికల వ్యవస్థ పూర్తిగా కూలిపోయిందని అన్నారు. ఎన్నికల్లో భారత ప్రధాని నరేంద్ర మోదీ చాలా తక్కువ మెజారిటీతో మూడోసారి ప్రధానిగా గెలుపొందారని అన్నారు. భాజపాకు ప్రయోజనం చేకూర్చుడానికి ఎన్నికల సంఘం ఓట్ల దొంగతనంలో పాలుపంచు కుందని ఆరోపించారు. 2014 నుంచి ఏదో తప్పు జరుగుతోందని తనకు అనిపిస్తోందని.. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల పైనా అనుమానాలు ఉన్నాయని రాహుల్ అన్నారు.ఎన్నికల దుర్వినియోగానికి సంబంధించిన అన్ని ఆధారాలు తమవద్ద ఉన్నాయని.. లోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ ఎలా జరిగిందనే విషయాన్ని త్వరలోనే తాము ప్రజల ముందు నిరూపిస్తామని పేర్కొన్నారు. తాము బయటపెట్టే నిజంతో ఈసీ (ఊఈ) పునాదులు కదిలిపోతాయన్నారు. ఓట్ల కుంభకోణంలో పాల్గొన్న ఎన్నికల కమిషన్ అధికారులు పదవీవిరమణ చేసినా కూడా వారిని వదలమని హెచ్చరించారు. భాజపా కోసం ఈసీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని ఆరోపించిన ఆయన.. దాన్ని రుజువు చేసేందుకు తమవద్ద అణుబాంబు లాంటి ఆధారాలున్నాయని అన్నారు. కాగా ఈ ఆరోపణలను ఈసీ తీవ్రంగా ఖండించింది. అవన్నీ నిరాధార ఆరోపణలేనని.. రాహుల్ లాంటి వారు చేస్తోన్న బాధ్యతారాహిత్య వ్యాఖ్యలను పట్టించుకోనక్కర్లేదని తెలిపింది.

# బనకచర్లపై లోకేశివి అవగాహన లేని మాటలు

**● మిగులు జలాల గురించి అప్పడే ఎలా తేలుస్తారు ● కెటిఆర్‌తో రహస్య భేటీ తరవాతనే తెరపైకి బనకచర్ల ● డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క సంచలన వ్యాఖ్యలు**



**తొలి అక్షరం/కొల్లాపూర్,ఆగస్ట్2:** బనకచర్లపై లోకేశ్ తదితర మంత్రుల తీరుపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కమండిపడ్డారు. అసలు జలాలకే మోక్షం లేదంటే ఇక మిగులు జలాలు ఎక్కడివని అన్నారు. తెలంగాణ వినియోగించుకోగా వచ్చిన నీళ్ల వాడుకుంటామని అంటున్నారని, అది ఇప్పట్లో సాధ్యం కాదన్నారు. పోలవరం లాంటి ప్రాజెక్టును పూర్తి చేయలేక పోతున్నారని అంటూ..ముందు దాని సంగతి చూడాలన్నారు. ఎపి మంత్రులు బనకచర్ల విషయంలో చేస్తున్న ప్రకటనలు వాస్తవ విరుద్ధమన్నారు, ఇకపోతే కెటిఆర్ లోకేశ్ కలిసిన తరవాతనే లోకేశ్ బనకచర్ల గురించి మాట్లాడుతున్నారని అన్నారు. ఈ ఇద్దరి మధ్య చీకట్లో ఏ ఒప్పందం కుదరిందో చెప్పాన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు ఈ ప్రభుత్వం వడ్డీలు కడు తోందని డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్క అన్నారు. పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన బిఆర్ఎస్ ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తి చేయలేదన్నారు. కనీసం గతంలో కాంగ్రెస్ శంకుస్థాపన చేసిన ప్రాజెక్టులను కూడా ఆ పార్టీ పూర్తి చేయలేకపోయిందని ఎద్దేవా చేశారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు డిప్యూటీ– సీఎం శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు– చేసిన సభలో మాట్లాడిన ఆయన.. గత ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కృష్ణా నదిపై గత ప్రభుత్వం ఒక్క ప్రాజెక్టు కూడా ఎందుకు కట్టలేదన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ఎందుకు పూర్తి చేయలేదు. ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తామని సీఎం హామీ ఇచ్చారు. తెలంగాణ నిర్మించే ప్రాజెక్టుల నిర్మాణాలు పూర్తయిన తర్వాత బనకచర్ల కట్టుకోవచ్చు న్నారు. ప్రజలను తప్పు దోవ పట్టించే వ్యాఖ్యలు ఏపీ మంత్రులు మాట్లాడ కూ దదన్నారు. తెలంగాణకు ద్రోహం చేసింది.. భారత రాష్ట్ర సమితని అన్నారు. సీఎం, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఢిల్లీ వెళ్లారు కాబట్టే బనకచర్ల ప్రాజెక్టు ఆగిందన్నారు. ఏపీ మంత్రి లోకేశ్ తప్పుదోవ పట్టించే వ్యాఖ్యలు చేయకూడదన్నారు. మిగులు జలా లు ఉంటేకదా బనకచర్ల గురించి మాట్లాడాల న్నారు. 2 లక్షల ఎకరాలు మునిగిపోకుండా పోలవరం కట్టుకో వచ్చు. ముంపు గ్రామాల ప్రజల తరఫున పోరా డేం దుకు మేం సిద్ధంగా ఉన్నామని డిప్యూటి సిఎం అన్నారు.


# బిసి రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ డ్రామాలు

(మొదటి పేజీ తరువాయి)

చెప్పిందని.. కానీ ప్రభుత్వం ఏర్పాటై రెండు సంవత్సరాలు అవుతున్న ఇంకా ఎందుకు ఆలస్యం చేస్తున్నారని ప్రశ్నించారు. ఎంఐఎం చేతిలో కీలుబొమ్మగా ఉన్న కేసీఆర్ ముస్లింలకు 12శాతం రిజర్వేషన్‌లు అమలు చేస్తామని అసెంబ్లీలో ప్రకటించారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. బీసీ రిజర్వేషన్లను 22 శాతానికి కుదించారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అనేక విధాలుగా తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ బీసీలను పీఎం, సీఎంలను చేసిందా?అని ప్రశ్నించారు. బీసీలకు జనాభా సేకరణ తర్వాతే సామాజిక న్యాయం జరుగుతుంది. ఢిల్లీలో అనేక రకాలుగా సీఎం రేవంత్‌రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారు. రేవంత్‌రెడ్డి మాటలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు. బీసీల గురించి మాట్లాడే హక్కు కాంగ్రెస్‌కు లేదు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిందేనని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇందిరా పార్క్ వద్ద బీజేపీ ధర్నా నిర్వహించింది. బీసీ డిక్లరేషన్‌పై కాంగ్రెస్ ప్రభుత్వ తీరును బీజేపీ నేతలు ఎండగట్టారు. బీజేపీ తెలంగాణ చీఫ్ రాంచందర్ రావు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రులు , బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. గతంలో అమలైన 35 శాతం కంటే కూడా రెండు శాతం రిజర్వేషన్లు తగ్గించేలా కాంగ్రెస్ కుట్ర చేస్తుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆక్షేపించారు. 20శాతం ఇళ్లలోకి వెళ్లి ఎందుకు సర్వే చేయలేదని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీలో జనాభా పెరిగిందని బీసీల జనాభా తగ్గిందని లెక్కలు చెబుతున్నారని తెలిపారు. 42 శాతం పూర్తిగా బీసీలకు రిజర్వేషన్లు దక్కాల్సిందేనని డిమాండ్ చేశారు. బీసీల మెడలు కోసేలా ముస్లింలకు రిజర్వేషన్‌లు ఇవ్వడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు న్యాయం చేసిన పార్టీ బీజేపీ మాత్రమేనని ఉద్ఘాటించారు. గత 70 ఏళ్లలో కుల గణన ఎందుకు చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. కులగణన చేయని కాంగ్రెస్ తరఫున రాహుల్ గాంధీ పార్లమెంట్ ముందు ముక్కు నేలకు రాయాలని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ విషయంలో మార్పు వచ్చిందో సమాధానం చెప్పాలని కిషన్‌రెడ్డి నిలదీశారు. ఇప్పటికే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లు కింద ముస్లిం, క్రిస్టియన్‌లకు రిజర్వేషన్‌లు కల్పిస్తోందని తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ విషయాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. తెలంగాణ ఏ విషయం లో ఆదర్శమో రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ దేశ ప్రజలను మభ్యపెట్టేలా వ్యవహరిస్తున్నారని ఫైర్ అయ్యారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి మాయలో మనం పడకూడదని సూచించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కోసం అన్ని బీసీ సంఘాలు పోరాటం చేయాలని కోరారు. బీసీలకు బీజేపీ అండగా ఉంటు–ందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.బీసీ జనాభా సేకరణను కాంగ్రెస్ గతంలో ఎందుకు చేయలేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. బీసీలను మోసం చేసేందుకు కాంగ్రెస్ ఇంకా ప్రయత్నిస్తూనే ఉందని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో కానీ బీసీ నేతను ముఖ్యమంత్రి చేశారా అని భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ బీసీల పేరుతో రాజకీయం చేయాలని చూస్తోందని.. బీసీలకు ఎక్కడ ప్రాధాన్యమిచ్చిందని నిలదీశారు. తొమ్మిది మంది కార్పొరేషన్ ఛైర్మన్లను నియమిస్తే ఒక్క బీసీ నేతకు మాత్రమే అవకాశమిచ్చారని విమర్శించారు. క్యాబినెట్‌లో కేవలం ముగ్గురు బీసీ మంత్రులు మాత్రమే ఉన్నారన్నారు. బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే.. 42 శాతం రిజర్వేషన్లు కేవలం బీసీలకు మాత్రమే ఇవ్వాలని, ఇతర మతాల వారిని కలపొద్దని డిమాండ్ చేశారు. బీసీల హక్కులను ఎంఐఎం పార్టీ హరిస్తోందని, కాంగ్రెస్ కాలరాస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీసీలు పోరాడాల్సిన అవసరముందన్నారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో అనేక అంశాలు ఉన్నాయని, స్థానిక సంస్థల్లో, విద్యా, ఉద్యోగ అవకాశాల్లో బీసీలకు 42 శాతం ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. బీఆర్ఎస్ హాయంలో బీసీ శాతం 23 కు పడిపోయిందని ఆయన మండిపడ్డారు. బీసీల కళ్లలో మట్టి కొట్టిన పార్టీ బీఆర్ఎస్ పార్టీఅని, బీఆర్ఎస్ పార్టీకి ఓబీసీ ల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని ఆయన ఏకిపారేసారు.

# శ్రావణమాసంలో ఆలయంలో భక్తుల సందడి

● వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా తిరుప్పావడసేవా




**తొలి అక్షరం/నర్సింహులపేట. ఆగస్టు 03:** నర్సింహులపేట గ్రామంలో ని ఇంద్రకీలాద్రి పర్వతం పై వెలిసిన శ్రీ వెంకటశ్వరస్వామి సమేత పద్మావతి, అలివేలు మంగమ్మల ఆలయంలో రెండవ సారి తిరుప్పావడ సేవా (అన్న కూటోత్సవం) కార్యక్రమం శ్రావణ మాసంలోని శనివారం రోజున అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ కార్యానిర్వహాణాధి కారి వెంకట్రావు ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ నందనాచార్యులు, రాంబాబు చార్యులు వేద మంత్రోచరణల మధ్య ప్రత్యేక పూజలు , అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. స్వామి వారికి చక్కెర పొంగిలి, దద్దోజనం, పులిహోరతో పాటు పలు రకాల తీర్థప్రసాదాలు తయారు చేసి , స్వామి వారి మూలవిరాట్ , అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలకు పలు రకాల పూలమాలతో, తులసీ మాలలతో అలకరించి తిరుప్పావడ సేవా (అన్నకూటోత్సవం) కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్య వైశ్యలు మండలంలోని అన్ని గ్రామాల భక్తులు, గ్రామస్థులు పాల్గొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ జూనియర్ అసిస్టెంట్ మార్క శేఖర్, తో పాటు భక్తులు.ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఒక్కరోజు బ్యాగులకు స్వస్తి సరదాగా పలు వంటకాలతో విద్యార్థుల కుస్తీ

● షాద్ నగర్ ఠాగూర్ మరియు వివేకానంద ఉన్నత పాఠశాలలలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం ● ఉత్సాహంగా పాల్గొన్న వివిధ తరగతుల విద్యార్థిని విద్యార్థులు ● పలు రకాల ఆహార పదార్థాలతో నిర్వహించిన స్టాల్స్ ● విద్యార్థులు చేసిన ఆహార పదార్థాలను పర్యవేక్షించిన టీచర్లు ● వారి తల్లిదండ్రులతో నిండిపోయిన రంగరాజ ఆడిటోరియం ● పిల్లల సృజనాత్మకతకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరం పాఠశాల చైర్మన్ రాజేంద్రప్రసాద్




**తొలి అక్షరం/షాద్ నగర్,ఆగస్టు 02:** ఎప్పుడూ చదువు లేనా అప్పుడప్పుడు పిల్లలకు కాస్త ఆటవిడుపు కూడా ఉండాలి కదా స్కూల్ అంటే గుర్తుకు వచ్చేది బరువైన బ్యాగులు, గంపెడు పుస్తకాలు, హోంవర్కులు ఎప్పుడూ ఇదేనా అనుకునే చిన్నారులకు అప్పుడప్పుడు కొంచెం కొత్తగా ఆలోచించి పిల్లలలో సృజనాత్మకతను తట్టి లేపాలని ఉద్దేశంతో ఠాగూర్ ఉన్నత పాఠశాల యాజమాన్యం పిల్లలకు శనివారం ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లలు ఉత్సాహంగా పాల్గొని వారి ఇంటి దగ్గర నుండి తయారు చేసి తీసుకువచ్చిన వివిధ రకాల ఆహార పదార్థాలను స్టాల్స్ గా ఏర్పాటుచేసి ప్రదర్శించడం జరిగిందని పాఠశాల చైర్మన్ రాజేంద్రప్రసాద్ తెలిపారు.విద్యార్థులు స్వయంగా రకరకాల వంటలతో పాటు చిరుతిళ్లను తయారుచేసి ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. పలువురు విద్యార్థులు వెజ్ బిర్యానీలతో పాటు పులిహోర,నువ్వుల లడ్డూలు, డబుల్కామీటా, మంచూరియా, గులాబ్ జామున్, జిలేబీలు, సమోసాలు, లడ్డూలు,అరిసెలు తదితర పిండి వంటకాలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పిల్లల సృజనాత్మకతను తట్టి లేపాలని ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని. ఈ విధమైన కార్యక్రమాల వలన పిల్లలలో పోటీ తత్వం పెరిగి వారి మానసిక వికాసానికి తోడ్పడుతుందని తెలిపారు.పిల్లలు తయారుచేసిన పలు రకాల వంటకాల స్టాళ్లను పాఠశాల ప్రిన్సిపల్ అంజలి మరియు పలువురు టీచర్లు పరిశీలించి వారు తయారు చేసిన వంటకాలపై పలు సూచనలు సలహాలు చేశారు. అలాగే పిల్లలు తయారుచేసిన వంటకాలను పరిశీలించడానికి విద్యార్థుల తల్లిదండ్రులు వారి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున ఠాగూర్ హైస్కూల్ రంగరాయ ఆడిటోరియంలో పాల్గొని వారి ఆహార పదార్థాలను పరిశీలించి రుచి చూడడం జరిగిందని పాఠశాల యాజమాన్యం తెలియజేశారు. ఠాగూర్ పాఠశాల ప్రిన్సిపల్ అంజలి, కరుణాకర్ గౌడ్,నరేష్,సంతోష్,ఇందిరా, విజయలక్ష్మి,మంజుల,సంధ్య, మరియు వివేకానంద పాఠశాల చైర్మన్ రవి ప్రకాష్ వివేకానంద పాఠశాల ప్రిన్సిపల్ సీతాలక్ష్మి, అనూష, షాహినా, సత్యాంజలి, మహేశ్వరి, పాల్గొన్నారు.

# 9 మంది కార్యదర్శులు సస్పెండ్ 6గురు ఎంపీవోలకు షోకాజులు

● జారీ చేసిన కలెక్టర్ హనుమంతరావు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 02:** యాదాద్రి భువనగిరి జిల్లాలో నకిలీ హాజరు నమోదు చేసి విదులలో నిర్లక్ష్యం వహించిన 9 మంది పంచాయితీ కార్యదర్శులను జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు శనివారం సస్పెండ్ చేశారు.పంచాయితీ కార్యదర్శులు వారి విధులలో భాగంగా ప్రతిరోజు డీఎస్ఆర్ యాప్లో హాజరు నమోదు చేసుకోవాల్సి ఉంటుందని, కానీ వారు నకిలీ హాజరు నమోదు చేసినట్లు తెలియడంతో ఈ చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. వారు ఆత్మకూరు(ఎం),మోత్కూర్,గుండాల, రామన్నపేట, చౌటుప్పల్, సంస్థనారాయపురం మండలాల్లోని పంచాయతీ కార్యదర్శులు సస్పెండ్ అయ్యారు. అదేవిదంగా పంచాయితీ కార్యదర్శులను పర్యవేక్షించడంలో నిర్లక్ష్యం చేసిన ఆరుగురు మండల పంచాయితీ అధికారులకు షోకాజు నోటీసులు జారీ చేసారు.

# బీసీలపై నిజమైన ప్రేమ ఉంటే, ముందుగా నీ సీఎం పదవికి రాజీనామా చేసి బీసీల చేతిలో పెట్టు

● ఎన్నికల ముందు ఒకటి... అధికారంలోకి వచ్చాక ఒకటి రేవంత్పై ఆగ్రహం

● బీసీలను మోసం చేసిన కాంగ్రెస్కు ప్రజలే బుద్ధి చెప్తారు.

● బీసీలపై ప్రేమ ఉంటే సీఎం పదవిని బీసీలకు అప్పగించు పసుపుల ప్రశాంత్



**తొలి అక్షరం/షాద్ నగర్,ఆగస్టు 02:** ఇందిరా పార్క్లో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీ మహాధర్నా సందర్భంగా మీడియా ప్రతినిధుల ప్రశ్నలకు సమాధానమిస్తూ బీజేపీ యువనేత పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ తీవ్రంగా స్పందించారు. “ఎన్నికల ముందు బీసీలపై అపార ప్రేమ చూపించిన రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మాట మార్చడం విచారకరం. 42% రిజర్వేషన్లు కల్పిస్తానన్న హామీని గాలిలో కలిపేశారు. ఇప్పుడు మాత్రం కేంద్రం చెయ్యాలి, ముస్లింలను యాడ్ చేస్తాం, ఆర్డినెన్స్ తీసుకొస్తాం అని మాయ మాటలు చెబుతున్నారు. ఇవన్నీ ముందే తెలియవా? అప్పుడు ఎందుకు మాట్లాడలేదు?”అలాగే, పసుపుల ప్రశాంత్ మండిపడి ఇలా అన్నారు:“బీసీలపై నిజమైన ప్రేమ ఉంటే, ముందుగా నీ సీఎం పదవికి రాజీనామా చేసి బీసీల చేతిలో పెట్టు. 42% బీసీలున్నారు అంటే మంత్రి పదవుల్లో ఎందుకు ఇవ్వలేదు? కేవలం ఓట్లు అడిగేటప్పుడే బీసీలు గుర్తొస్తారా?చివరగా ఆయన ప్రజలకు పిలుపునిస్తూ ఇలా హెచ్చరించారు: “ఇది బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పే సమయం. స్థానిక ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెప్పేరు!”కేవలం ఓట్లు కోసం ప్రేమ నటన చేస్తే బీసీలు ఊరుకునే పరిస్థితి లేదు. ప్రజలు చూస్తున్నారు. స్థానిక ఎన్నికల్లో రేవంత్ రెడ్డికి తగిన బుద్ధి చెబుతారు” అంటూ హెచ్చరించారు.ఇది కేవలం బీసీలకు ప్రాధాన్యత లేని ప్రభుత్వాన్ని ఎదిరించే మొదటి అడుగు మాత్రమేనని, ఇక మీదట బీజేపీ బలంగా బీసీల గొంతుగా నిలుస్తుందన్నారు.

# పేద ప్రజల పక్షాన కమ్యూనిస్టులు

● సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 02:** పేద ప్రజల పక్షాన కమ్యూనిస్టు పార్టీ ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తుందని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు.శనివారం ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నూతనంగా ఎంపికైన జిల్లా కార్యదర్శికి, జిల్లా కార్యవర్గ సభ్యులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న బునాదిగాని కాలువ పనులను వెంటనే పూర్తిచేసి రైతులకు సాగునీరు అందించాలని కోరారు.మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలన్నారు. గ్రామ గ్రామాన పార్టీని బలోపేతం చేసి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పార్టీ ఉనికి చాటుకోవాలని అన్నారు. కార్యక్రమానికి ముందు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డికి, జిల్లా సహాయ కార్యదర్శులు బోలగాని సత్యనారాయణ, చెడే చంద్రయ్య,జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పుల ముత్యాలు, కుసుమని హరిచంద్ర,ఎండి ఇమ్రానును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చేనేత సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాసికంటి లక్ష్మీనరసయ్య,సిపిఐ పార్టీ మండల కార్యదర్శి మారుపాక వెంకటేశం,సహకార కార్యదర్శి ఎండి నయుం,మండల నాయకులు యాస బుచ్చిరెడ్డి, జల్ది రాములు,సుల్తాన్ పురుషోత్తం,జక్క దయాకర్ రెడ్డి, సోలిపురం లింగారెడ్డి, కసరబోయిన సత్తయ్య,గుర్రం రాజమణి, బొబ్బల లాల్ రెడ్డి, కల్వల నరసయ్య,పంజాల వెంకటేశం,మజ్జిగ నరసయ్య, సోమనబోయి నరసింహ, మారుపాక అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.


# బ్రాహ్మణపల్లిలో బిఆర్ఎస్ నాయకులు ముత్యం యాదగిరి మృతి

● పార్థివదేహానికీ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

**తొలి అక్షరం/ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 02:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ముత్యం యాదగిరి అనారోగ్యంతో మృతి చెందగా వారి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం మసాన్ పల్లి గ్రామంలో ఇటీవల మృతిచెందిన పంగ సుశీల కుటుంబ సభ్యులు పంగ మోహన్ రెడ్డిని కలిసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్,మాజీ జెడ్పీటీసీ రామకృష్ణ రెడ్డి,మాజీ సర్పంచ్ యాదగిరి ,మాజీ సర్పంచ్ బండారు శ్రీనివాస్,రామచంద్రు, రాజు,బాలరెడ్డి, వెంకట్ రెడ్డి, రంజిత్ రెడ్డి, చంద్రగిరి, యాదగిరి, బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# గుండ్లగూడెంలో రేషన్ కార్డుల పంపిణీ

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 02:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం గుండ్లగూడెం గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డు లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు కొండ్రాజు వెంకటేశ్వరరాజు, ఆలేరు మండల మాజీ ఎంపీపీ గంధమల అశోక్, గ్రామ శాఖ అధ్యక్షులు దూసరి ఆంజనేయులు గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి దూసరి మురళీధర్ గౌడ్,తుంగ కుమార్,ఎస్టీ సెల్ క్రాంతి నాయక్, ఆలేరు మండల్ యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ తేజవత్ రాహుల్ నాయక్, శివ లాల్ తండా గ్రామ శాఖ అధ్యక్షులు కేతావత్ నరేష్ నాయక్ మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రవణ్ రెడ్డి, నాయకులు మైదం రాములు, బైరపాక ఇసాక్, మహబూబ్, మల్లారెడ్డి, మల్లేష్, సోమ్లా నాయక్, ఏలియా, కల్లూరి రాజు, చెక్కిల ప్రశాంత్, శివ నాయక్ , సుభాష్, సంపత్, మిట్ట వినయ్,లబ్ధిదారులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిఐ లింగయ్యని సన్మానించిన పారుపల్లి బిఆర్ఎస్ నాయకులు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 02:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలో ఎస్హెచ్ఓగా భాధ్యతలు తీసుకున్న ఎస్ లింగయ్య సిఐని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన పారుపల్లి గ్రామశాఖ బిఆర్ఎస్ నాయకులు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి బూడిద రాములు, తాజామాజీ సర్పంచ్ లగ్గాని రమేష్, బిజ్జల సోమరాజు, దుంపల కిషన్ రెడ్డి, బొడ్డు నర్సయ్య ,సీహెచ్ ఉప్పలయ్య,చంద్రయ్య, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పార్థివదేహానికీ నివాళు లర్పించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 02:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటాకొండూరు మండలం నాంచారిపేట ( తాళ్లబాయి ) గ్రామానికి చెందిన పైళ్ల రవీందర్ రెడ్డి అనారోగ్యంతో మరణించగ వారి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు తాజామాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మరియు గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధాపురంలో తల్లిపాల వారోత్సవాలు

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 02:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం సిద్ధాపురం గ్రామంలోని అంగన్వాడి సెంటర్లో తల్లిపాల వారోత్సవాలు ప్రోగ్రాం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వాణిశ్రీ మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పెట్టాలి వాటిలో వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుంది అని బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే పెట్టాలి బయట డబ్బా పాలు పెట్టకూడదు. ఏడు నెలల నుండి రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు మరియు అదనపు ఆహారం పెట్టాలి అని ఆమె మాట్లాడారు. అంగన్వాడీ టీచర్ మేఘలత మరియు పేరెంట్స్ సోనీ,మానస, స్వాతి, కవిత, తదితరులు పాల్గొన్నారు.



# కెమిస్ట్ డ్రగ్గిస్ట్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం




**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 2:** మహబూబాబాద్ మున్సిపాలిటీలో ఐఎంఏ భవనంలో కెమిస్ట్, డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార మహెూత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని నూతన కార్యవర్గ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన అధ్యక్షులు పేరాల సంవత్ రావు ,ప్రధాన కార్యదర్శి సోమ పురుషోత్తం,కోశాధికారి బెజుగం రాజు వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.నూతనంగా ఎన్నుకోబడిన సభ్యులు సంఘ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్రావు, జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన యువ చైతన్య సైకిల్ యాత్ర

**తొలి అక్షరం/మిర్యాలగూడ,ఆగస్టు 2:** గంజాయి,డ్రగ్స్ అరికట్టాలని సోషల్ మీడియా బెట్టింగ్ వ్యాపాలను నిషేధించాలని డిమాండ్ చేస్తూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో గత పది రోజుల క్రితం జులై 24న జిల్లాలో యువ చైతన్య సైకిల్ యాత్రను చేపట్టారు. నకిరేకల్ ల ప్రారంభమైన యాత్ర 25 మండలాలు 6 మున్సిపాలిటీలు 450 కిలోమీటర్లు సైకిల్ యాత్ర చేపట్టారు. ఊరువాడ తిరుగుతూ గ్రామాలలో ఉన్న పాఠశాలలో అవగాహన సదస్సులో నిర్వహిస్తూ చైతన్య పరిచారు. మండల కేంద్రాలలో రెసిడెన్షియల్ పాఠశాలలో, జూనియర్, డిగ్రీ కళాశాలల విద్యార్థులకు అవగాహన కల్పించారు. గ్రామాలలో సైకిల్ యాత్ర చేపడుతుండగా ప్రజల స్వచ్ఛందంగా ముందుకు వచ్చి యాత్రకు మద్దతు తెలిపారు. గ్రామస్థాయిలో విస్తరించిన గంజాయి డ్రగ్స నిర్మూలన కోసం డివైఎఫ్ఐ చేపట్టిన యాత్రను పలు అభినందించారు. చివరిగా శనివారం మిర్యాలగూడలో యాత్ర ముగిసింది. ముగింపు సభ నిర్వహించి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. యాత్ర చేపట్టిన నాయకులకు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి శాలువ పూలదండలతో సత్కరించారు. డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్ల మహేష్ ఆధ్వర్యంలో యాత్ర బృంద సభ్యులు పుల్లెంల శ్రీకర్, వి. మహేష్, గుండాల నరేష్, కట్ట లింగస్వామి, గద్దపాటి సుధాకర్, పోకుల శశిధర్, బొడ్డుపల్లి నరేష్, రాజేష్, సాయి తేజ యాత్రలో ఉన్నారు.

# మున్సిపల్ కార్మికులకు ఉచితంగా కిట్టులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

● 166 మంది మున్సిపల్ కార్మికులకు ఉచితంగా కిట్లను పంపిణీ కార్యక్రమం




**తొలి అక్షరం/షాద్ నగర్,ఆగస్టు02:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీలో 100 రోజుల ప్రణాళికలలో భాగంగా ప్రభుత్వం ఆధ్వర్యంలో 166 మంది మున్సిపల్ కార్మికులకు ఉచితంగా కిట్టులను పంపిణీ చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లిశంకర్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దసరా పండుగ పురస్కరించుకొని ఎమ్మెల్యే మున్సిపల్ కార్మికులకు 2500 బోనస్ ప్రకటన చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, నేతలు అగ్గనూర్ బస్వం, చెంది తిరుపతి రెడ్డి,రఘు నాయక్,వెంకట్ రాం రెడ్డి, మహ్మద్ ఇబ్రహీం, అందే మోహన్ ముదిరాజ్,శ్రీనివాస్, శ్రీనివాస్ యాదవ్,ఖదీర్, వాసు, నల్లమోని శ్రీధర్, అర్జున్ లక్షన్, బాల గంగాధర్ తిలక్,కొప్పునూరి ప్రవీణ్,సాయి వంశీ, జయ ప్రకాష్,శ్రీశైలం గౌడ్,రాజేష్ గౌడ్,మాధువలు యాదవ్,దిలీప్,గణేష్ రాథోడ్,శ్రీనివాస్, జగన్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్,రాజేష్ ముదిరాజ్, ప్రదీప్ ముదిరాజ్, కార్యకర్తలు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల్లో కూడా మంచివాళ్లు చెడ్డవాళ్లు ఉండవచ్చు...

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 02:** నిబద్ధ X అబద్ధజర్నలిస్టులు = రేవంత్ రెడ్డి అట్లా మాట్లాడడం తప్పు!! ఆ మాటలకు,ఆ సభలో ఉన్న పాత్రికేయులు, వామపక్షీయులు పగలబడి నవ్వడం ఇంకా తప్పు. కొంచెం ఆత్మాభిమానం మిగుల్చుకోగలగాలి.లోకంలో అన్ని చోట్లా ఉన్నట్టే జర్నలిస్టుల్లో కూడా మంచిచెడ్డావాళ్లు ఉంటారు. యజమాన్యాలు చెప్పినట్టో ఎడిటర్లు చెప్పినట్టో చెడ్డ రాతలు రాసేవాళ్ళుంటారు? సొంతంగా కూడా చెడ్డగా ఉండేవాళ్ళుంటారు?! రాజకీయ వాదులు మచ్చిక చేసిన పెంపుడు జంతువులూ ఉంటారు.మంచి జర్నలిస్టులలో కూడా వ్యక్తిత్వమున్నవాళ్ళు, అవకాశాలు,లేనివాళ్ళు, అవినీతి చేతకాని వాళ్ళు రకరకాలుగా ఉంటారు.పాత్రికేయులలో పుణ్య పాత్రికేయులను వేరు చేసే హక్కు మరెవ్వరికైనా ఉండొచ్చు? కానీ రాజకీయ నాయకులకు లేదు. ప్రమాణాలను, స్వీయ నియంత్రణను పెంచుకొమ్మని ఉచిత సలహా ఇవ్వవచ్చును కానీ,సాటి జర్నలిస్టులను వెలివేసి దూరం పెట్టమని కోరడం దుస్సాహసం. చెడ్డ జర్నలిస్టులను లక్ష్యంగా పెట్టుకున్నట్టు కనిపిస్తున్నా,ఈ రకం వ్యాఖ్యల వెనుక ఉన్నది మొత్తంగా జర్నలిజం మీద వ్యతిరేకతే. **ఒక ప్రత్యేకమైన మాధ్యమానికి చెందినవారిని చెడ్డ జర్నలిస్టులు అనడం ఇంకా అన్యాయం.**పాత్రికేయులు అనేక రాజకీయ, ప్రభుత్వ సభలను కవర్ చేస్తారు. ముందుసీట్లోనో వెనుకనో,కాలు మీద కాలు వేసుకోనో వేసుకోకుండానో రాజకీయ వాదుల ప్రసంగాలు వింటుంటారు. వాళ్లకు కూడా రాజకీయ నేతల మీద ఏవో అంచనాలు ఉంటాయి. ప్రసంగాలు వింటున్నప్పుడు ఆవేశాలు వస్తాయి.కానీ వేదికల మీదికి వెళ్లి దాడి చేయాలని జర్నలిస్టులు అనుకోరు, అనుకున్నా ఆ మాట చెప్పరు.ఇదీ అక్షర సత్యం!!

# బిసి బిల్లు కోసం 72 గంటల రిలే దీక్షలు

● యూనిటెడ్ ఫూలే ఫ్రంట్,..గోరిగే నర్సింహ కురుమ గందసిరి వేణు



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 2:** మహుబుబాబాద్ జిల్లా తెలంగాణ జాగృతి నాయకులు గందసిరి వేణు అధ్యక్షున జరిగిన బిసి బిల్లు 42శాతం ప్రవేశపెట్టాలని ఆమోదం తెలపాలని డిమాండ్ తో తెలంగాణ జాగృతి అధ్వర్యంలో తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇంద్ర పార్క్ వేదికగా 72 గంటల రిలే నిరాహార,దీక్ష,ను,విజయవంతం చేయాలని సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. ముఖ్య అతిథిగా,యూనిటెడ్ ఫూలే.ఫ్రంట్ ,రాష్ట్ర,కో,కన్వీనర్ గోరిగే నర్సింహ కురమ, హాజరై మాట్లాడుతూ ఆగష్టు 4.5 6.7 జరుగు 72 గంటల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇంద్ర పార్క్ వేదికగా జరుగుతున్న నిరహార దీక్షను విజయవంతం చేయాలని రాష్ట్ర లో కాంగ్రెస్, సెంటర్లో బిజేపీ,రాజాకియలు,చేస్తున్నారు. బిసి బిల్లు 42శాతం ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు, బిసి బిల్లు ప్రవేశపెట్టన యెడల, రాష్ట్ర ప్రభుత్వం పై కేంద్ర ప్రభుత్వం పై మరో ఉద్యమానికి సిద్ధం, అవుతామని హెచ్చరించారు.ఈ,కార్యక్రమంలో, సంగెం,హర్షిత్, గోపు.సదనంద్. సతిష్.వెంటే. శ్రీనువాస్,కరికే,కర్ణకర్,గిరగాని శ్యామ్ గౌడ్,ధర్మరపు పవణ్,పెర్ల గణేష్, ములకల నరేష్, రాజేష్, వేణు, ప్రసాద్, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా అవగాహన సదస్సు

● సోషల్ మీడియాలో బాధ్యతయుతంగా వ్యవహరించి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి: అశ్వరావుపేట ఎమ్మెల్యే జారె ఆది నారాయణ




**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 2:** అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకంగా సోషల్ మీడియా అవగాహన సదస్సు నిర్వహించారు. సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శులు ఖమ్మం పార్లమెంట్ ఇంచార్జ్ వీరాపురం రామ లక్ష్మణ్ రావు, మహబూబాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ అంబాల శివకుమార్, జిల్లా మరియు నియోజకవర్గ స్థాయి నుంచి సోషల్ మీడియా ప్రతినిధులు పాల్గొని సోషల్ మీడియా లో ఏ విధంగా పనిచేయాలో గ్రామ కో ఆర్డినేటర్లకు అవగాహన కల్పించారు.అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు చెందిన గ్రామపంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ తరపున ఉమ్మడి గ్రామాలలో 105 మందిని సోషల్ మీడియా గ్రామ కో ఆర్డినేటర్లు గా ఇటీవల నియమితులైన వారికి సోషల్ మీడియా వేధికగా బి ఆర్ ఎస్ చేస్తున్న అసత్య ప్రచారాలు తిప్పికొట్టాలని మన ప్రభుత్వం మీద జరుగుతున్న అసత్య ప్రచారాలు టెక్నాలజీతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి వేగంగా చేరవేసే సాధనంగా సోషల్ మీడియాను ఉపయోగించాల్సిన అవసరాన్ని ఎమ్మెల్యే జారె ఆది నారాయణ వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీ కోసం పనిచేసే సోషల్ మీడియా కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు అర్హులైన అందరికి అందేలా కృషి చేస్తానని అశ్వా రావుపేట నియోజకవర్గంలో ఇప్పటికే 500 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేస్తున్నామని మనం చేసే పనులను ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలతో నేరుగా మమేకమయ్యే వేదికగా ప్రజలకు సోషల్ మీడియా మాధ్యమం ద్వారా చేరవేయాలని పల్లెపల్లెకు పార్టీ సంక్షేమ పథకాలు చేరేలా సోషల్ మీడియా డిజిటల్ మాధ్యమాన్ని ఉపయోగించాలని సూచించారు. సోషల్ మీడియా సైనికులకు తాను స్వంతంగా 5 లక్షల రూపాయల విలువైన ఇన్సూరెన్స్ చేయించడంతో పాటు వారికి అండగా నిలబడతానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐదు మండలాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు సోషల్ మీడియా కో ఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ప్రకృతిపై అవగాహన కలిగి ఉండాలి

● విశ్వ సమాజం వ్యవస్థాపకులు... విశ్వ జంపాల.




**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 2:** శనివారం విశ్వ సమాజం, జాతీయ సేవా సంస్థ (ఎన్ ఎస్ ఎస్) ల ఆధ్వర్యంలో గార్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో "ప్రకృతి పరిరక్షణ-విద్యార్థుల పాత్ర" అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్ లో విశ్వ సమాజం వ్యవస్థాపకులు విశ్వ జంపాల ముఖ్యతిదిగా పాల్గొని ప్రసంగించారు. పంచ భూతాలుగా పిలవబడుతున్న భూమి, గాలి, నీరు, అగ్ని, ఆకాశం మానవులతో పాటు సకల జీవరాశుల మనుగడకు మూలాధారమని అన్నారు. విశ్వ సమాజం పంచ భూతాలను జీవ కారకాలుగా నామకరణం చేసి తీర్మానించిందని తెలిపారు.ఇక నుండి పంచ భూతాలను ఆ పేరుతో కాకుండా జీవ కారకాలుగా పిలవాలని పేర్కొన్నారు. సృష్టికి మూలం మట్టేనని, మట్టి నుండి మానవ నాగరికత ఆవిర్భవించి కొనసాగుతుందన్నారు. ప్రతి జీవి జీవ కారకాల నుండి ఉద్భవించి తిరిగి జీవ కారకాలంలోనే కలిసిపోతుందనే వాస్తవిక దృక్పథాన్ని మనిషి అర్థం చేసుకున్న నాడే మానవ జీవనం సజావుగా జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు ప్రకృతి పట్ల సరైన అవగాహనను కలిగి ఉండి ప్రకృతి పరిరక్షణకు పూనుకోవాలని కోరారు. ప్రకృతి పరిరక్షణలో భాగంగా ప్రతి విద్యార్థి తన పేరుతో ఒక మొక్కను నాటి పరిరక్షించాలని పిలుపునిచ్చారు.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వేముల రవీందర్ అధ్యక్షతన జరిగిన ఈ సెమినార్లో కళాశాల ప్రిన్సిపల్ మేడం, రాజకుమారి, కళాశాల అధ్యాపకులు చాంప్ల, లక్మాలాల్, అడపాల ప్రసాద్ రావు, జోగ్య, జి సోమన్న, డాక్టర్ యు శ్రీనివాస్, టి నాగేశ్వరరావు, జి రాంబాబు, జి సుజాత, వెంకటరమణ, రాకేష్,.. విశ్వ సమాజం సభ్యులు వజ్రం నాగేశ్వరరావు,గిన్నారపు మురళి తారకరామారావు, నాన్ టీచింగ్ స్టాఫ్, తాజుద్దీన్, రాజశేఖర్, సత్యనారాయణ, ముత్తయ్య అధిక సంఖ్యలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# బనకచర్ల ప్రాజెక్టుపై బిఆర్ఎస్ చెస్తూన్న దుష్పచారాన్ని తీవ్రంగా ఖండింస్తూన్నాము

● కోండపల్లి రామచందర్ రావు టిడిపి పార్లమెంట్ కన్వీనర్ మహబూబాబాద్


**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 2:**శనివారం మహబూబాబాద్ పార్లమెంట్ ఆఫీస్ లో ఎర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రామచందర్ రావు మాట్లాడుతూ మాజీముఖ్యమంత్రి కెసీఆర్, కెటిఆర్, హరీశ్ రావు బనకచెర్ల ప్రాజెక్టును ముందుపెట్టి ప్రాంతీయవిభేదాలుసృష్టించి తెలంగాణలో తెలుగుదేశం ఎదగరాదనె దురుద్దేశంతో పని కట్టుకుని ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. బనకచెర్ల ప్రాజేక్టు పై రెండు రాష్ట్రాల విజ్ఞప్తులను కేంద్రం పరిశీలించి తన నిర్ణయం వెల్లడించినంక ఎవరికిరావసిన వాట వారికి రానప్పుడు మాట్లాడాలి తప్ప పనికట్టుకోని ప్రతిరోజు చెప్పిన అంశం పైనే పలుమార్లు అబద్ధాలు ప్రచారం చెయ్యటం కెసిఆర్ కుటుంబానికి తగదని తెలిపారు.ఆనాడు తెలంగాణ బిల్లుకు వెతిరేకంగా పార్లమెంటులో ప్లకార్డులు పట్టుకొన్న జగన్ స్నేహితుడు అయ్యాడు,కెసీఆర్ కు టిక్కెట్ ఇచ్చి ఓట్లు వెసి గెలిపించిన తెలుగుదేశం పార్టీ శత్రువు అయిందని అన్నారు.కెసీఆర్ ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు రాయలసీమను రతనాల శీమనుచెస్తానని,రెండు రాష్ట్రాలు కత్తులు దూయటం అవసరం లేదని కరచాలనంకావాలని , భేషజాలు కు పోకుండా పెద్దన్న పాత్ర పోషిస్తానని అప్పుడు ప్రగతి భవన్లో ఇరువురు ముఖ్యమంత్రులు కడికాలు పెట్టి నెడు ఎడమ కాలును చూపుతున్నారని తెలిపారు.రెండు తెలుగు రాష్ట్రాల నుండి ప్రవహిస్తున్న గోదావరి,క్రిష్ణ నదుల నుండి ప్రతి ఎటా దాదాపు 3000 టి ఎం సి ల నీరు వృథాగా సముద్రం పాలవుతోంది అని ,ఆనాడు రిడిజైనింగ్ పెరుతో ఇంజనీరు అవతారమెత్తిన కెసీఆర్ నెడు ప్రజలకు ఎమి సమాదానం చెపుతారని అన్నారు.అబివృద్దిలో రెండు తెలుగు రాష్ట్రాలు ముందంజలో ఉండాలని నారా చంద్రబాబు నాయుడు పలు సందర్భాల్లో తన ఆకాంక్షను వెల్లడించారు.తెలుగుదేశం పార్టీ ఎదుగుతే తన పార్టీకి మనుగడ కష్టమని కెసీఆర్ ఓర్వలేక, చంద్రబాబునాయుడుపైన,తెలుగు దేశం పార్టీ పైన ఆంద్రపార్టీ అని చెబుతూ ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టి తన ఉనికిని కాపాడుకోవాలని చూస్తున్నారని, ఇలాంటి అనాలోచిత చర్యలను మీము తీవ్రంగా ఖండిస్తున్నాను.ఈ సమావేశంలో సుతారపు వెంకటనారాయణ టిడిపి మాజీ రాష్ట్ర కార్యదర్శి,డోర్నకల్ నియోజకవర్గ పరిశీలకులు, పిట్టల రాము టిడిపి పార్లమెంట్ మాజీ ఉపాధ్యక్షుడు,ప్రెమ్ చంద్ వ్యాస్ టిడిపి మాజీ పార్లమెంట్ అధికార ప్రతినిధి,బోమ్మ వెంకటేశ్వర్లు టిడిపి పట్టణ అధ్యక్షులు పాల్గొన్నారు.



# కార్మిక ఉద్యమ నాయకుడు తెలబోయిన లక్ష్మయ్య ఆశయ సాధనలో పురోగమిద్ధాం

● భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్టియు రాష్ట్ర కార్యదర్శి ఎం శ్రీనివాస్

**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 2:** కామ్రేడ్ లక్ష్మన్న విద్యార్థి దశ నుండే విప్లవ భావాలతో విప్లవద్యమంలో అలుపెరుగని పోరాటాలు నిర్వహించి కార్మిక రాజ్య స్థాపనే దేయంగా విప్లవ కార్మిక సంఘాన్ని అంటిపెట్టుకొని సమ సమాజ స్థాపన నూతన ప్రజాస్వామిక విప్లవమే తన శ్వాసగా పనిచేస్తూ నెల 24న మన నుండి దూరమైనప్పటికీ ఆయన కలలు అన్నటువంటి కోరుకున్నటువంటి లక్ష్యసాధన విప్లవ మార్గమే ఈ దేశానికి విముక్తి మార్గమని రాజ్యసాధన కోసం ఐ ఎఫ్ టి యు కార్యకర్తలం ఆయన అందించిన జెండాను ముందుకు తీసుకు వెళ్లినప్పుడే ఆయన కందించే నిజమైన నివాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు ఏపూరి వీరభద్రం, హాళావత్ లిగ్యా, జిల్లా అధ్యక్షులు పర్వత కోటేష్, జిల్లా కార్యదర్శి శివారపు శ్రీధర్, సహాయ కార్యదర్శి మదంశెట్టి నాగేశ్వరరావు, తేజావత్ శోభన్, ఎండి జబ్బర్, అల్లి యాకాంబరం,తదితరులు పాల్గొన్నారు



# మలిదశ తెలంగాణ ఉద్యమ కారుల జనరల్ బాడీ మీటింగ్‌ను జయప్రదం చేయండి

**● ఆలేరులో జరిగిన సన్నాహక సమావేశంలో వక్తల పిలుపు**

తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 02: మలిదశ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్రను పోషించిన ఉద్యమ కారులకు కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇస్తానని చెప్పిన 250 గజాల ఇంటి స్థలం హామీని వెంటనే అమలు చేయాలని తెలంగాణ మలిదశ ఉద్యమ కారులు ఆర్.జనార్ధన్, మొరిగాడి వెంకటేష్,చెక్క వెంకటేష్, పసుపునూరి వీరేశం,పిక్క శ్రీనివాస్,ఆడేపు బాలస్వామి లు డిమాండ్ చేశారు. ఆగస్టు 5న ఆలేరు కమలమ్మ,జనార్ధన్ ఫంక్షన్ హాల్లో జరిగే విస్తృత స్థాయి జనరల్ బాడీ మీటింగ్ సన్నాహక సమావేశం ఆలేరు గెస్ట్ హౌస్లో మొరిగాడి వెంకటేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు గడుస్తున్న ఈ కాలంలో రాష్ట్రంలో పాలకులు మారారు,అనేక మందికి అధికారం,పదవులు వచ్చాయని,ఇదంతా ఉద్యమకారుల పోరాట ఫలితంగానే జరిగిందని కానీ, తెలంగాణ మలిదశ ఉద్యమ కారులకు మాత్రం ఒరిగింది ఏమీలేదని ఆవేదన



చెందారు.తెలంగాణ మలి దశ ఉద్యమంలో 12 వందల మందికి పైగా ఒరిగిపోయారని,లక్షలాది మంది ఉద్యమంలో పాల్గొని అనేక కష్టాలు,నష్టాల పాలయ్యారని, జీవితాన్ని ఉద్యమానికి రోజులు, నెలల తరబడి వెచ్చించారని, నిరాశ్రయులయ్యారని వారికి కనీస గౌరవం కూడా లేదని ఆవేదన చెందారు.అధికారంలోకి తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని, ఉద్యమకారులను ఇబ్బందులకు గురి చేసిన వారికి, ఉద్యమ ద్రోహులకు పదవులు, అధికారం దక్కిందని అన్నారు.మలిదశ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్క ఉద్యమ కారునికి,ఉద్యమంలో పాల్గొన్న పోరాట వనితలకు ప్రభుత్వం లబ్ధి చేకూరే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఆగస్టు 5 న,ఆలేరు కమలమ్మ, జనార్ధన్ ఫంక్షన్ హాల్లో జనరల్ బాడీ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని మలిదశ ఉద్యమకారులు అన్ని గ్రామాల నుంచి అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మలిదశ తెలంగాణ ఉద్యమ కారులు ఆకవరపు మోహనరావు, పసుపునూరి వీరేశం,ఇక్కిరి శ్రీనివాస్, ఎలగందుల సురేష్, కందగట్ల నరేందర్, కెమిడి ఉప్పలయ్య, ఆలేటి కిషన్,రచ్చ రామనర్సయ్య,బడుగుల జహంగీర్,పూల నాగయ్య,చిమ్మి అబ్బసాయిలు, కర్రె అశోక్, కోటగిరి ఆంజనేయులు,బందెల సుభాష్,దూడం మధు,చాగంటి కృష్ణ, కె.అంజయ్య, పాత్రికేయులు, ఎలక్ట్రానిక్ ప్రతినిధులు ఎలుగల కుమారస్వామి, మంచన మల్లేశం,రవి, కూల్ల సిద్దులు, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్‌లో వనమహోత్సవం

**- మొక్కలు నాటిన కమిషనర్ శైలజ, మాజీ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్**

తొలి అక్షరం/మేడ్చల్ మల్కాజిగిరి/మేడిపల్లి:ఆగస్టు 02: బోడుప్పల్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు పరుస్తున్న వంద రోజుల కార్యాచరణలో భాగంగా శనివారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో వనమహోత్సవం నిర్వహించారు. నాలుగో డివిజన్ లోని శ్రీలక్ష్మీనగర్ ఉద్యానవనం స్థలంలో స్థానిక పెద్దలతో కలిసి కార్పొరేషన్ కమిషనర్ శైలజ మొక్కలు నాటారు. కమిషనర్ తో పాటు మాజీ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిశోర్ గౌడ్, శానిటరీ ఇన్ స్పెక్టర్ నారాయణ రెడ్డి, ఇతర అధికారులు, వార్డు ప్రజలు, కార్పొరేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ నిధుల నుండి మున్నూరు కాపు సంఘ భవనానికి నిధులు మంజూరు చేయండి

తొలి అక్షరం/కోరుట్ల ఆగస్ట్ 2: బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు ని కలిసిన మెట్ పల్లి ము న్నూరు కాపు సంఘ సభ్యులు. ఎం పీ ధర్మపురి అరవింద్ నిధుల నుం డి వారి యొక్క సంఘం భవన ని ర్మాణం కోసం కోసం నిధులు కేటా యించాలని రాష్ట్ర నాయకులు డా క్టర్ రఘు ని కోరారు. బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షులు బోడ్ల రమేష్ ,జిల్లా నాయకులు శ్రీక ర్ గౌడ్ చింతల, మరియు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాల్య వివాహాలపై న్యాయ విజ్ఞాన సదస్సు

**● సదస్సుకు ముఖ్య అతిథులుగా సీనియర్ సివిల్ జడ్జి స్వాతి రెడ్డి జూనియర్ సివిల్ జడ్జి కొత్త రవి ● న్యాయ విజ్ఞాన సదస్సులో బాల్యవివాహాలపై, ఫోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమం ● సదస్సులో పాల్గొన్న న్యాయవాదభార అసోసియేషన్ అధ్యక్షుడు నర్వ వేణుగోపాల్ రావు, ప్రధాన కార్యదర్శి గుండుబావి శ్రీనివాస్ రెడ్డి ● సదస్సులో పాల్గొన్న నందిగామ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్**






తొలి అక్షరం/నందిగామ,ఆగస్టు 02: బాల్యవివాహాలు సమాజంలో మాయని మచ్చగా తయారయ్యాయని, వీటిని న్యాయపరంగా కచ్చితంగా రూపుమాపాల్సిందేనని న్యాయ విజ్ఞాన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ సివిల్ జడ్జి స్వాతి రెడ్డి అన్నారు. మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాల్య వివాహాలపై న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా షాద్ నగర్ సీనియర్ సివిల్ జడ్జి స్వాతి రెడ్డి, జూనియర్ సివిల్ జడ్జి కొత్త రవిలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో న్యాయవాద బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నర్వ వేణుగోపాలరావు, ప్రధాన కార్యదర్శి గుండు బాబు శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షుడు చీపిరి చంద్రశేఖర్ యాదవ్ లతో పాటు న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నందిగామ మండల సర్కిల్ ఇన్స్పెక్టర్ పి ప్రసాద్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన స్వాతి రెడ్డి మరియు కొత్త రవిలు మాట్లాడుతూ బాల్య వివాహాలను నిరోధించాల్సిన అవసరం మన అందరి పైన ఉందంటూ, ఫోక్సో చట్టంపై అవగాహన కల్పిస్తూ, చట్ట ప్రకారం నిర్దేశించిన మగవారికి 21, ఆడవారికి 18, సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహం చేయాలని, వయస్సు నిండిన వారైతే మానసిక పరిపక్వత ఉంటుందని, లేదంటే చిన్నతనంలో వివాహాలు చేయడం వలన వారి కాపురాల్లో మనస్పర్ధలు వచ్చే అవకాశాలు చాలా ఉంటాయని, తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు చట్టం ప్రతిపాదించిన వయస్సు దాటిన తర్వాతనే వివాహాలు చేయాలని తెలిపారు. బాల్యవివాహాలు సమాజంలో ఒక మాయని మచ్చగా తయారయ్యాయని, బాల్య వివాహాలు కొన్ని కొన్ని సందర్భాలలో కేసులుగా మారతాయని, అభివృద్ధి దిశగా పయనిస్తున్న మన దేశంలో అందరూ చట్టాలను గౌరవించాలని, ఒకవేళ బాల్యవివాహాలు చేపడితే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా తెలిపారు. గ్రామాలలో బాల్యవివాహాలపై ఇంకా అవగాహన కార్యక్రమాలు పెంచే విధంగా అందరూ సహకారం మరియు ప్రోత్సాహం అందించాలని, బాల్య వివాహాల వలన జరిగే నష్టాలను అందరికీ వివరించాలని, బాల్య వివాహాలు చట్టవిరుద్ధం అని అందరికీ తెలియజేశారు. చట్ట విరుద్ధమైన పనులు చేయడం ద్వారా లేనిపోని కేసులలో ఇరుక్కొని ఇబ్బంది పడతారని, అందుకే చట్టవిరుద్ధమైన పనులు చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో నందిగామ మండల సర్కిల్ ఇన్స్పెక్టర్ పి ప్రసాద్ మాట్లాడుతూ నందిగామ మండల కేంద్రంలో ఈ మధ్యనే 45 ఏండ్ల ఒక వ్యక్తితో, 13 సంవత్సరాల అమ్మాయికి బాల్య వివాహం జరిగిందని, దీనిపై చర్యలు తీసుకున్నామని ఎవరు బాల్య వివాహాలను ప్రోత్సహించవద్దని, ఎవరు చట్టాలకు అతీతం కాదని, బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే తల్లిదండ్రులతోపాటు ప్రోత్సహించిన వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, బాల్య వివాహాలను రూపుమాపాల్సిన బాధ్యత సమాజంతో పాటు తల్లిదండ్రులకు కూడా ఉంటుందని, ఎవరైనా బాల్య వివాహాలు జరిపిస్తే తక్షణమే పోలీసు వారికి సమాచారం అందించాలని, సమ సమాజ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని అందరినీ కోరారు. న్యాయ విజ్ఞాన సదస్సుకు హాజరైన న్యావల బాల అసోసియేషన్ అధ్యక్షులు నర్వ వేణుగోపాల్ రావు ప్రధాన కార్యదర్శి గుండుబావి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షుడు చీపిరి చంద్రశేఖర్ యాదవ్, మాజీ ప్రధాన కార్యదర్శి మనోహర్ రెడ్డిలు ప్రసంగిస్తూ బాల్య వివాహాలను రూపుమాపి, విద్యార్థిని విద్యార్థులు ఉన్నత చదువులు చదివే విధంగా ప్రోత్సహించాలని, బాల్య వివాహాల వలన ఎన్నో కుటుంబాలు నష్టాల పాలవుతున్నాయని, పూర్తి మానసిక పరిపక్వత సాధించిన తర్వాత వివాహాలు చేస్తే, ఏవైనా సమస్యలు వచ్చినప్పుడు ఆ సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనే మానసిక పరిపకత ఉంటుందని, చిన్నతనంలో వివాహాలు చేస్తే మానసిక పరిపక్వత లేని కారణంగా కుటుంబాల్లో తరచు గొడవలు జరిగే ప్రమాదం ఉంటుందని, శారీరక ఎదుగుదల కూడా లేక శారీరకంగా కూడా చాలా నష్టపోతారని, చిన్నతనంలోనే పిల్లలు పుట్టడం వలన ఎన్నో సమస్యలని ఎదుర్కోవాల్సి వస్తుందని, అందుకే చట్టం నిర్దేశించిన వయస్సు ఆధారంగానే పెళ్లిళ్లు చేసి అందరూ సంతోషంగా ఉండాలని కోరారు. మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన బాల్యవివాహల న్యాయవిజ్ఞాన సదస్సుకు న్యాయవాదులు పి. కృష్ణా రెడ్డి, కే. మనోహర్ రెడ్డి,ఇ. నర్సిములు, ఎండీ. రహీముద్దీన్, బి.రమేష్, మణికంఠ, శ్రీనివాస్ మూర్తి, కే.శ్రీకాంత్ తదితరులతోపాటు జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ మరియు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మెట్ పల్లిలో తల్లి పాల వారోత్సవాలు

తొలి అక్షరం/కోరుట్ల ఆగస్ట్ 2: తల్లిపాల వారోత్సవాల సందర్భం గా మెట్ పల్లి టౌన్ లోని గవర్న మెంట్ హాస్పిటల్ ,ప్రైవేట్ హాస్పి టల్ లోని తల్లిపాల గురించి అవ గాహన కల్పించడం జరిగింది బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రుపాలు ప ట్టించాలి అన్ని విధాల శ్రేయస్కారం ఆరు నెలల వరకు తల్లిపాలే ఇవ్వా లి. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ హాస్పిటల్ సూపర్డెంట్ సాజిద్ అ హ్మద్ మిషన్ హాస్పిటల్ డాక్టర్ హె ప్సిబా, అంగన్వాడీ ప్రతిభ, శోభా రాణి, షమీం ,అంగన్వాడి టీచర్లు తల్లిపాల గురించి అవగాహన కల్పించారు

# రక్తదానం చేసి ప్రాణాలు కాపాడిన మహమ్మద్ ఆరిఫ్



తొలి అక్షరం/కోరుట్ల ఆగస్ట్ 2: రక్తదాన చేసి మరి ఒకరి ప్రాణాలు కాపాడిన ఆరిఫ్ కోరుట్ల లో ఒక హా స్పిటల్ లో చికిత్య పొందుతున్న 14 సంవత్సరాల బాలునికి అత్య వసరముగా బి పాజిటివ్ బ్లడ్ 3 యూనిట్స్ అవసరం కాగా మెట్ పల్లి పట్టణానికి చెందిన రాయల్ ఫ్రూట్స్ యజమాని మహమ్మద్ ఆ రీఫ్ వెంటనే స్పందించి మరియు కో రుట్ల కు చెందిన ముక్త్యార్ రక్త దా నం చేసారు.వీరిని సన్మానం చేసి ప్ర శంస పత్రాలు అందజేశారు. అనం తరం కుటుంబ సభ్యులు మరియు పలువురు అభినందించారు

# మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

**● చెడు అలవాట్లకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దు ● మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, డీఎస్పీ రాజశేఖర్ రాజు**

**● ముగిసిన యువ చైతన్య సైకిల్ యాత్ర**




తొలి అక్షరం/మిర్యాలగూడ,ఆగష్టు 2: మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండి మంచి భవిష్యత్తును నిర్ణయించుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు అన్నారు. గంజాయి డ్రగ్స్ నిర్మూలించాలని మత్తుపదార్థాలను అరికట్టాలని సోషల్ బెట్టింగ్ యాప్లను నిషేధించాలని డిమాండ్ చేస్తూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన యువ చైతన్య సైకిల్ యాత్ర శనివారం మిర్యాలగూడలో ముగిసింది. ఈ సందర్భంగా ఓ ఫంక్షన్ హాల్లో జరిగిన సభలో వారు పాల్గొని మాట్లాడారు. నేటి బాలలే రేపటి దేశ పౌరులని అలాంటి యువత చెడు అలవాట్లకు బానిస కావద్దని సూచించారు. సరదాల కోసం చెడు అలవాటును నేర్చుకున్నట్లయితే జీవితాలు నాశనం అవుతాయని సూచించారు. చిన్నప్పటినుంచి ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఉన్నత స్థానాలు ఎదిగేందుకు యువత కృషి చేయాలని కోరారు. ప్రధానంగా గంజాయి, డ్రగ్స్ దూరంగా ఉండాలని, ఆన్లైన్లో బెట్టింగ్ యాప్లను ప్రభుత్వాలు నిషేధించాలని డిమాండ్ చేశారు. మంచిగా చదివి ఉన్నత స్థానాలు ఎదిగి తల్లిదండ్రుల ఆశయాలను ఆశలను నెరవేర్చాలని పిలుపునిచ్చారు. దేశంలో రాష్ట్రంలో ప్రాంతాలలో జరుగుతున్న పరిణామాలను ఎప్పటికప్పుడు యువత అర్థం చేసుకొని దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. గ్రామాలలో పెరిగిపోతున్న గంజాయి,డ్రగ్స్ సోషల్ మీడియా యాప్ల విషయం పై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు యువ చైతన్య సైకిల్ యాత్ర చేపట్టినట్టు తెలిపారు. డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ మాట్లాడుతూ దేశంలో యువతను మతం, మతోన్మాదం వైపు మళ్ళించే ప్రయత్నాలు పాలకులు చేస్తున్నారని విమర్శించారు. దేశంలో రాష్ట్రంలో నిరుద్యోగం రోజు రోజుకి పెరిగిపోతుందని ఎన్నికల ముందు ఇచ్చిన ఉద్యోగాల భర్తీ అధికారంలోకి వచ్చాక అమలు చేయడం లేదని విమర్శించారు. దీనికి తోడు గంజాయి, డ్రగ్స్, సోషల్ మీడియాలో బెట్టింగ్ యాప్ ల ద్వారా యువత జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగ భూతాన్ని తరిమికొట్టే విధంగా ప్రభుత్వాలు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. నేటి యువత ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవి నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సైన్స్ విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మువ్వా రామారావు, సామాజికవేత్త డాక్టర్ మునీర్, సిపిఎం జిల్లా నాయకులు వినోద్ నాయక్, కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు రేమిడల పరుశురాములు, డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లం మహేష్, సిపిఎం టూ టౌన్ కార్యదర్శి భావండ్ల పాండు,జిల్లా నాయకులు కోడి రెక్క మల్లయ్య, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి, డి వై ఎఫ్ ఐ రాష్ట్ర నాయకులు పఠాని శ్రీనివాస్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పల్లా బిక్షం, వదూద్, శ్రీను నాయక్, ఆశీర్వాదం, రవి నాయక్, నాగేంద్రప్రసాద్, ఐద్వా నాయకురాలు అరుణలు పాల్గొన్నారు.

## తాడిచర్లలో కలెక్టర్ పర్యటన

**- ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ**



**తొలి అక్షరం/భూపాలపల్లి, ఆగస్టు 02:** శనివారం తాడిచర్ల గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి వివిధ విభాగాలను తనిఖీ చేశారుకలెక్టర్ రాహుల్ శర్మ ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. రోగులతో మాట్లాడి అందిస్తున్న వైద్యం, మందుల లభ్యత, సిబ్బంది హాజరు, వైద్య సేవలు గురించి ప్రజల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మందుల స్టాక్, శానిటేషన్ పరిస్థితులు, రికార్డుల నిర్వహణ, ఓపి రిజిస్టర్ తదితర అంశాలను సమీక్షించారు. ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, సిబ్బంది సమయానికి హాజరవుతున్నారా? రోగులకు తగిన వైద్యం అందించబడుతుందా అనే అంశాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, పిచ్చి మొక్కలు తొలగించి మొక్కలు నాటాలని ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మీ సేవ కేంద్రాల తనిఖీ

**- నిబంధనలు ఉల్లంఘిస్తే కటిన చర్యలే**




**తొలి అక్షరం/కాటారం, ఆగస్టు 02:** మీ సేవా ద్వారా అందించే పౌర సేవలకు ప్రభుత్వంనిర్దేశించిన రుసుము కంటే అదనంగా తీసుకుంటే చర్యలు తప్పవని ఈడీఎం శ్రీకాంత్ స్పష్టం చేశారు. శనివారం కాటారం మండల కేంద్రంలోని మీ సేవా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సేవల అందుబాటు ప్రజలకు అందిస్తున్న సౌకర్యాలు తదితర అంశాలను పరిశీలించారు. ప్రజలు ఏవైనా సమస్యలు ఎదుర్కొం టున్నట్లయితే సంబంధిత అధికారులను సంప్రదించాలని, ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలని నిర్వాహకులకు సూచించారు. ప్రజలకు అంతరాయం లేకుండా సేవలు అందించాలని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలందించడమే మీ సేవా కేంద్రాల కర్తవ్యం అని తెలిపారు. మీ సేవా కేంద్రాల ద్వారా అందించు సేవలకు సంబంధించి ధరల పట్టిక ఏర్పాటు చేయాలని మీ సేవా కేంద్రం నిర్వహకులను ఆదేశించారు.

## ప్లాస్టిక్ రహిత ప్రాంతంగా తిరుమలయ్య గుట్టను ఏర్పాటు చేద్దాం

**- ప్లాస్టిక్ వద్దు బట్ట బ్యాగులే ముద్దు. ఐక్య వేదిక పిలుపు తిరుమలనాథ స్వామిని దర్శించుకున్న అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్**

**తొలి అక్షరం/వనపర్తి :** శ్రావణమాస రెండవ శనివారం రోజున వనపర్తి ఇలవేలుపూ తిరుమలయ్య గుట్టపై తిరుమలనాథ స్వామి దర్శనార్థం వెళ్లిన ఐక్యవేదిక సభ్యులకు నిస్వార్థ ఆర్గనైజేషన్ వారు బట్ట ప్లాస్టిక్ రహిత సమాజాన్ని పరిచయం చేయాలని కోరడంతో మేము కూడా ప్రజలకు ప్లాస్టిక్ వద్దని, బట్ట బ్యాగు ముద్దని ప్రచారం చేయడం జరిగింది. ఆ తరువాత తిరుమల స్వామిని దర్శించుకొన్న సతీష్ యాదవ్ కు పూజారులు స్వాగతం పలికి పూజ చేసి దీవెనలు ఇవ్వడం జరిగింది. అధ్యక్షుడు సతీష్ యాదవ్ మాట్లాడుతూ,వనపర్తి ప్రజలకు ఆయురారోగ్యాలు, దీవెనలు ఇవ్వాలని కోరారు. అలాగే అవినీతిపరులను అంతమొందించాలని మొక్కుకోవడం జరిగింది. రాబోయే ఎన్నికలలో అవినీతిపరులను ఓడించాలన్న మా లక్ష్యానికి బలం చేకూర్చలని స్వామిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ తోపాటు యూత్ కాంగ్రెస్ నాయకులు పాండు సాగర్, గౌని కాడి యాదయ్య, నాగరాజు, రామస్వామి, శ్రీను, నిస్వార్థ ఫౌండేషన్ యువకులు, మహిళలు, పాల్గొన్నారు.



# ఆగస్టు 5,6,7 తేదీలలో తమిళనాడు రాష్ట్రం రామేశ్వరంలో ఏఐఎఫ్‌ఎఫ్ డబ్ల్యూఎఫ్ 4వ జాతీయ మహాసభలు జయప్రదం చేయండి

**● సెప్టెంబర్ 11న రామన్నపేటలో భువనగిరి యాదాద్రి జిల్లా మత్స్యకారుల జిల్లా సదస్సు**

**● టీఎం కెఎం కె ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ పిలుపు**



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 2:** తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం భువనగిరి యాదాద్రి ముఖ్య బాధ్యుల సమావేశం ఈరోజు కందుల హనుమంతు అధ్యక్షతన అమరవీరుల భవన్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిఎం కెఎం కేఎస్ రాష్ట్ర కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్ హాజరయ్యారు. లెల్లెల బాలకృష్ణ మాట్లాడుతూ భారతదేశంలో మత్స్యవృత్తి జీవనాధారంగా సుమారు 6కోట్ల మంది మత్సకారులు, మత్సకార్మికులు ఉపాధి పొందుతున్నారు. మత్య సంపద చేపలు, రొయ్యల ఉత్పత్తులు, ఎగుమతుల ద్వారా దేశానికి కోట్లాది రూపాయల విదేశీ మారక ద్రవ్యం ఆదాయంగా వస్తున్నది. మత్యవృత్తే జీవనాధారంగా ఉన్న మైదాన ప్రాంత మత్స్యకారులు, సముద్రతీర ప్రాంత మత్యకారులు, చేపల మార్కెట్లలో హెరీల్సేల్,రీటైల్ వ్యాపారం చేసేవాళ్లు చేపల ఎగుమతులు, దిగుమతులు, డ్రెస్సింగ్ అండ్ ప్రాసెసింగ్ చేసే మత్యకారులు మరియు ఇతర అనుబంధ వలల తయారీ, బోట్ల తయారీ, ఐస్ ప్యాకింగ్ అనుబంధ వృత్తులపై ఆధారపడి కోట్లాది మత్స్యకారులు సరైన ఆర్థిక అభివృద్ధి లేక పేదరికంతో అనేక ఇబ్బంధులు పడుతూ తమ కుటుంబాలు గడుపుతున్నారని అఖిల భారత మత్స్యకారులు మత్స్య కార్మిక సమాఖ్య ఏఐ ఎఫ్ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ 4వ జాతీయ మహాసభలు ఈ నెల5, 6, 7 తేదీలలో తమిళనాడు రాష్ట్రంలోని రామేశ్వరంలో జరుగుతున్నాయి, తెలంగాణ రాష్ట్రం నుండి 20 మంది ప్రతినిధులు హాజరవు తున్నామని, మూడు రోజులపాటు జరగబోయే అఖిల భారత మత్స్యకారుల మహాసభలలో దేశంలోని మత్స్యకారుల సమస్యలపై వారి హక్కుల కోసం నిరంతరం ఆందోళన పోరాటాలు నిర్వహించడానికి కార్యాచరణ రూపొందిస్తామని, అఖిల భారత మత్స్యకారులు మత్స్య కార్మిక సమాఖ్య (ఏఐఎఫ్ ఎఫ్ డబ్ల్యూ ఎఫ్) దేశవ్యాప్తంగా మత్స్యకారులను చైతన్యం చేస్తుందన్నారు, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మత్స్యకారుల హక్కులను కలరాస్తుందని మత్స్యకారులకు ఉపయోగ పడే సంక్షేమ పథకాలను ఎత్తి వేస్తుందని అందులో భాగంగానే ఎన్ సి డి సి ఎన్ ఎఫ్ డిబి స్కీములను రద్దు చేసారని విమర్శించారు, వేంటనే అ స్కీములను పునరుద్ధరించాలని డిమాండ్...మాటూరి బాలరాజు గౌడ్ మాట్లాడుతూ జిల్లాలో పట్టణీకరణ,పారిశ్రామల పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారుల మాఫీయ పెద్ద ఎత్తున చెరువులు కుంటలు కాల్వలు కబ్జాలు చేస్తున్నారు అధికారులు కూడా చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు కావున వెంటనే కబ్జాలకు గురైన చెరువులు కుంటలు కాల్వ లను ప్రత్యేక సిబ్బందిని నియమించి శాటిలైట్ సిస్టం ద్వారం సర్వేలు చేసి ఎఫ్ టి ఎల్ హద్దురాళ్లు ఎర్పాటు చేయాలి. అలాంటి వారిపై ల్యాండ్ గ్రామింగ్ కేసులు పెట్టాలి.జల వనరులను, రిజర్వాయర్లను మత్స్యకారుల నుండి దూరంచేసి పెద్దపెద్ద కార్పొరేట్లకు అప్పగిస్తున్నారు. వేలాదిమంది మత్యకారులను గంగమ్మకు, చేపలవేటకు దూరంచేస్తూ మత్స్యకారుల పొట్టలుకొడుతున్నారు, 50సం. రాలు నిండిన మత్స్యకారులకు రూ/- 5 వేల వృద్ధాప్య పింఛను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ బొలగాని జయరాములు, సంఘం జిల్లా నాయకులు గంగాదేవ్ దాసు భాషయ్య గంగాదేవ్ ఇస్తారి నిరుడు ముత్తయ్య కందుల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి సమస్యల పరిష్కారం కోసం అమరవీరుల స్పూర్తితో గీత కార్మికులు ఉద్యమించాలి

**● కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొలగాని జయ రాములు**



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 2:** కల్లుగీత కార్మికుల సమస్యలపై నిరంతరం పనిచేసి తమ జీవితాలను త్యాగం చేసిన అమరవీరులను స్మరిస్తూ వారి స్పూర్తితో గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాల్సిన అవసరం కల్లు గీత కార్మికులకు ఉన్నదని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జిల్లా ప్రధాన కార్యదర్శి బోలగాని జయరాములు గీత కార్మిక సోదరులకు పిలుపునిచ్చారు. శనివారం రోజున రామన్నపేట పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ గెస్ట్ హౌస్ లో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆగస్టు 2 నుండి 18 వరకు రాష్ట్రవ్యాప్తంగా కల్లు గీత కార్మిక ఉద్యమము లో పనిచేసి అమరులైన అమరులను స్మరిస్తూ జరుపు అమరుల యాధిలో సామాజిక చైతన్య యాత్ర ను రామన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ ప్రాంత కల్లు గీత కార్మిక ఉద్యమంలో కీలక భూమిక వహించిన అమరజీవి మునుకుంట్ల ఎల్లయ్య గారి చిత్రపటానికి పూలమాలవేసి కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బోలగాని జయరాములు గారు నివాళులర్పిస్తూ జోహార్లు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో బోలగాని జయరాములు మాట్లాడుతూ గీత కార్మికుల హక్కుల కోసం సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేసే మునుకుంట్ల ఎల్లయ్య గారు మన మధ్యన లేకపోవడం చాలా బాధాకరమని వారి ఆశయ సాధన కోసం మనమంతా పనిచేయాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు. కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలని, కల్లు గీత కార్మికుల సంక్షేమానికి 5000 కోట్ల రూపాయలు కేటాయిస్తూ ప్రతి కుటుంబానికి రెండు లక్షల రూపాయల ఆర్థిక సహకారం అందించాలని ప్రతి గీత కార్మికుడికి మోటార్ బైక్ ను అందించాలని. తాటి చెట్టు నుండి పడి మరణించిన వారికి శాశ్వత వికలాంగులకు పది లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, జిల్లాలో పెండింగ్లో ఉన్న ఎక్స్గ్రేషియాలకు తక్షణమే నిధులు విడుదల చేసి బాదిత కుటుంబాలకు అందించాలని. వృత్తి చేస్తున్న ప్రతి గీత కార్మికుడికి సేఫ్టీమోకులు అందించాలని, గీత కార్మికులకు 4000 రూపాయల వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలని. గీత కార్మికులు సహజ మరణం పొందిన 5 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ఇచ్చే విధంగా గీతన్న బీమా పథకాన్ని వర్తింపచేయాలని.తాటి ఈత వనాల పెంపకం కోసం5 ఎకరాల భూమి కేటాయించాలని నీటి సౌకర్యం కల్పించాలని ప్రతి జిల్లా మండల కేంద్రంలో నీరా దుకాణాలు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. జిల్లా ఉపాధ్యక్షులు బావండ్లపల్లి బాలరాజు, మండల అధ్యక్షులు ఎర్ర రవీందర్, జిల్లా నాయకులు కూనూరు మల్లేశం, మండల కోశాధికారి మునుకుట్ల లెనిన్, కూనూరు శ్రీనివాస్, భూపతి నరసింహ, బావండ్లపల్లి సత్యం, గోపగోని శంకరయ్య, వీరమల్ల ముత్తయ్య, అంతటి మల్లేశం, ఎర్ర మల్లేష్,ఎర్ర సత్తయ్య, బాలగోని నరసింహ, రామ లక్ష్మయ్య, బొడిగె రమేష్, వీరమల్ల ముత్తయ్య, దంతూరి సైదులు పాల్గొన్నారు.

# యువత మంచి మార్గంలో నడవాలి





**● మరిపెడ సీఐ రాజకుమార్ గౌడ్ ● యువకులను పట్టిపీడిస్తున్న గంజాయిని కూకటివేళ్లతో పారద్రోలుదాం ● మరిపెడ సిఐ రాజ్ కుమార్ గౌడ్ ఎస్సై బోలగాని సతీష్ గౌడ్ ● గుండెపూడి గ్రామంలో ఇంటింటికి వెళ్లి ముమ్మరంగా తనిఖీలు చేసిన పోలీసులు ● తనిఖీలలో భాగంగా అధికంగా నల్ల బెల్లం నాటుసార మందు పట్టివేత**

**● అక్రమాలకు పాల్పడే కఠినత్ములపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తాం**



**తొలి అక్షరం/మరిపెడ ఆగస్టు 2:** గ్రామంలో ప్రజలందరూ అక్రమమైన చెడు మార్గాలకి అలవాటు పడకుండా మంచి బాటలో నడుస్తూ సంతోషంగా జీవించాలి అని శాంతిభద్రతల కోసమే పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కాటన్ సెర్చ్ నీ నిర్వహిస్తున్నామని మరిపెడ సిఐ రాజ్ కుమార్ గౌడ్ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం, గుండెపుడి గ్రామంలో శనివారం తెల్లవారుజామున 30 మంది పోలీసు సిబ్బందితో ముమ్మరంగా కాటన్ సెర్చ్ నిర్వహిం చామన్నారు తనిఖీల్లో భాగంగా గ్రామంలో ఇంటింటికి వెళ్లి తనిఖీ చేసాం అన్నారు దీంట్లో భాగంగా వారి ఇండ్లలో అక్రమ గుడుంబా నిషేధిత నల్ల బెల్లం మద్యాన్ని అధికంగా స్వాధీనపరచుకున్నట్లు తెలిపారు. ఎవరైనా సరే గ్రామంలో అసాంఘిక కార్యకలాపాలకు తోడ్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు ముఖ్యంగా నేటితరం యువత గంజాయి అనే ఊబిలో పడి జీవితాలను నాశనం చేసుకుంటు న్నారు అన్నారు ఇలా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ గంజాయి వ్యాపారాన్ని చేస్తున్న అక్రమార్కులు ఎవరైనా ఉంటే మాకు సమాచారం అందించండి మీ వివరాలు గోప్యంగా ఉంచుతాం అన్నారు అలాంటి వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు వాళ్ళ పైన పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి జైలుకు పంపిస్తాం అన్నారు ఈ కార్యక్రమంలో మరిపెడ సీఐ రాజకుమార్ మరిపెడ స్థానిక ఎస్సై బోలగాని సతీష్ సిరోలు ఎస్ఐ సంతోష్ ఎస్సై ప్రవీణ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# రాహుల్ గాంధీ వ్యాఖ్యలు పరిణతి లేని విమర్శలు

**- ఫెడరేషన్ ఆఫ్ ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్స్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు పింగళి వెంకటేశ్వర రావు**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),ఆగస్టు2:** దేశ ఆర్థిక వ్యవస్థపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు కేవలం రాజకీయ విమర్శలుగా మాత్రమే చూడలేం అవి ఒక జాతీయ నాయకుడికి ఉండాల్సిన పరిణతి, చారిత్రక అవగాహన, దేశం పట్ల గౌరవం లోపించాయని స్పష్టంగా తెలియజేస్తున్నాయని ఫెడరేషన్ ఆఫ్ ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్స్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు పింగళి వెంకటేశ్వర రావు అభిప్రాయ పడ్డారు. దేశ ఆర్థిక పురోగతిలో అనేక మంది నాయకుల కృషి, ఆయా ప్రభుత్వాల విధానాలు ఉన్నాయి.ఆ చరిత్రను విస్మరించి, ప్రస్తుత ప్రభుత్వాన్ని కించపరచడానికి ప్రయత్నించడం ఒక రకంగా దేశాన్ని, దేశం కోసం శ్రమించిన మహానుభావులను అవమానించడమే అని పీవీ రావు పేర్కొన్నారు.**ఆర్థిక సంస్కరణల పరంపర:** భారతదేశ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుత స్థాయికి చేరుకోవడానికి నిరంతర కృషి ఉంది. పి.వి. నరసింహారావు కాలంలో మొదలైన ఆర్థిక సంస్కరణలు దేశాన్ని ప్రపంచ మార్కెట్‌కు పరిచయం చేశాయి.ఆ తర్వాత అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వం ఆర్థికంగా దేశానికి బలమైన పునాదులు వేసింది.ఈ పునాదుల పైనే ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం అనేక సంస్కరణలతో దేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేసింది.ఈ పరంపరను గుర్తించకుండా, కేవలం ప్రస్తుత ప్రభుత్వాన్ని విమర్శించడం రాజకీయ కక్ష సాధింపుగా కనిపిస్తుంది తప్ప, నిర్మాణాత్మక విమర్శగా కాదు పీవీ రావు అన్నారు.**రాజకీయ పరిణతి లోపం:** రాజకీయ నాయకుడిగా, రాహుల్ గాంధీ గతంలో తన పార్టీకే చెందిన పి.వి. నరసింహారావు పాలనను కూడా గౌరవించలేకపో యారు. ఇప్పుడు కూడా అదే ధోరణి కొనసాగిస్తున్నారు. నాయకత్వం అనేది కేవలం విమర్శించడం కాదు మంచిని అభినందించడం కూడా. ప్రతిపక్ష నాయకుడు ఎవరైనా దేశం కోసం ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను గుర్తించి అభినందించగలగాలి.అది రాజకీయ పరిణతికి నిదర్శనం.రాహుల్ గాంధీ వ్యాఖ్యల్లో ఈ పరిణతి కనిపించడం లేదు.అది ఆయన వ్యక్తిగత ఇమేజ్‌కు మాత్రమే కాదు, కాంగ్రెస్ పార్టీకి కూడా నష్టం కలిగిస్తుంది.పార్టీలో నిజంగా మంచి పని చేస్తున్న ముఖ్యమంత్రుల కృషిని కూడా ప్రజలు సందేహించేలా చేస్తుంది అని పీవీ రావు అన్నారు.**భగవద్గీత బోధనల సారం:** ఈ సందర్భంలో భగవద్గీతలోని ఒక బోధనను గుర్తు చేసుకోవాలి: "కామం, క్రోధం, లోభం వంటి వాటి వశమై మనిషి వివేకం కోల్పోతాడు." రాహుల్ గాంధీ వ్యాఖ్యలు అధికార ఆకాంక్ష, అహంకారం, అసూయ వంటి భావనల నుండి వచ్చాయని అనిపిస్తోంది. దేశ పురోగతిని గుర్తించలేకపోవడం, ఒక నాయకుడి విజయాన్ని అంగీకరించలేకపోవడం ఈ భావనల వల్లే. **ప్రజల ఆకాంక్షలు:** ప్రజలు నాయకులను వ్యక్తిగతంగా వ్యతిరేకించరు. కానీ, దేశం పట్ల గౌరవం లేని, అభివృద్ధిని అంగీకరించలేని ధోరణిని మాత్రం ఖచ్చితంగా తిరస్కరిస్తారు. ప్రజలకు కావాల్సింది దేశ ప్రయోజనాలను ముందు పెట్టే నాయకత్వం, వ్యక్తిగత



రాజకీయాల కోసం దేశాన్ని కించపరచని సంస్కృతి. రాహుల్ గాంధీ తమ ప్రవర్తనను మార్చుకోకపోతే, అది ఆయనకు, ఆయన పార్టీకి మరింత నష్టం కలిగిస్తుంది. రాజకీయాలు కేవలం అధికారం కోసం కాదు, దేశ అభివృద్ధి కోసం అనే విషయాన్ని ఆయన అర్థం చేసుకోవాలి అని పీవీ రావు సూచించారు.

# విలువైన వస్తువుల విషయంలో జాగ్రత్తగా ఉండాలి

- తొర్రూర్ సబ్ ఇన్స్పెక్టర్ జి.ఉపేందర్
- ఘరానా మోసం
- రూ.లక్షతో ఉడాయించిన ఆటో డ్రైవర్
- సీసీటీవీ పుటేజీతో పట్టివేత



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో,తొర్రూరు ప్రతినిధి,ఆగస్టు2:** ప్రజలు బయటకు వెళ్లినప్పుడు డబ్బులు,విలువైన వస్తువుల విషయంలో జాగ్రత్తగా ఉండాలని తొర్రూర్ సబ్ ఇన్స్పెక్టర్ జి ఉపేందర్ సూచించారు.శనివారం తొర్రూరు మండలం కేంద్రంలో రిటైర్డ్ ఉపాధ్యాయుడిని లక్ష రూపాయలతో మోసం చేయాలనుకున్న ఓ ఆటో డ్రైవర్‌ను తొర్రూరు పోలీసులు గంటల వ్యవధిలోనే చాకచక్యంగా పట్టుకున్నారు. తొర్రూరు పట్టణానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు ఆగస్టు 2న ఉదయం 10.40 గంటలకు, ఆయన యూనియన్ బ్యాంక్ నుంచి రూ. 70వేలు డ్రా చేశారు.తన వద్ద ముందే ఉన్న రూ. 30వేలతో కలిపి మొత్తం రూ.లక్షను హ్యాండ్‌బ్యాగ్‌లో పెట్టుకున్నారు.బ్యాంకు నుంచి బయటకు వచ్చిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు బస్ డిపోకు వెళ్లేందుకు మెయిన్ రోడ్డు వద్ద ఒక ఆటోను ఆపారు.ఆటో డ్రైవర్ సరేనని చెప్పడంతో ఆయన అందులో ఎక్కారు.మార్గమధ్యలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వద్ద పండ్ల బండి కనిపించడంతో, పండ్లు కొనుక్కోవడానికి ఆటో ఆపమని అడిగారు. డబ్బులు ఉన్న హ్యాండ్‌బ్యాగ్‌ను ఆటోలోనే వదిలి, పండ్లు కొనుగోలు చేయడానికి దిగారు.**ఆటో డ్రైవర్ పలాయనం:** రిటైర్డ్ ఉపాధ్యాయుడు పండ్లు తీసుకుని తిరిగి వచ్చేసరికి, ఆటో డ్రైవర్ హ్యాండ్‌బ్యాగ్‌తో సహా అక్కడి నుంచి ఉడాయించాడు. ఈ సంఘటనతో తీవ్ర ఆందోళనకు గురైన రిటైర్డ్ ఉపాధ్యాయుడు వెంటనే తొర్రూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.**పోలీసుల చాకచక్యమైన విచారణ:** రిటైర్డ్ ఉపాధ్యాయుడి ఫిర్యాదు మేరకు తొర్రూరు పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులు చుట్టుపక్కల ప్రాంతాల్లోని సీసీటీవీ పుటేజీలను పరిశీలించారు.ఆ పుటేజీల ఆధారంగా ఆటో నంబరును గుర్తించి,నిందితుడిని కొద్ది గంటల్లోనే పట్టుకున్నారు.నిందితుడి నుంచి రూ.లక్ష రికవరీ చేశారు.నిందితుడిపై తగిన చర్యలు తీసుకున్నట్లు తొర్రూరు ఎస్సై జి.ఉపేందర్ తెలిపారు. ప్రజలు ఇలాంటి సంఘటనల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

# ఆయిల్ సీడ్స్ చైర్మన్ జంగాకు పెళ్లి రోజు శుభాకాంక్షలు



**తొలి అక్షరం/హన్మకొండ ఆగస్టు 02:** తెలంగాణ ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా సుజాత రాఘవరెడ్డి ల పెళ్లిరోజు సందర్భంగా టేకుల గూడెం ఫామ్ హౌస్ లో కలిసి గజమాల వేసి శాలువాతో సత్కరించి ఇలాంటి పెళ్లి రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసిన 47 డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ సందెల విజయ్ కుమార్. వీరితో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల విద్యాసాగర్, గంగుల రాజి రెడ్డి, కాసర్ల నాగేష్, సత్యవరం మధుకర్, అశోక్, చిన్న, సురేందర్, దేవర రమేష్, సాయిరాజు, మాచర్ల శేఖర్, వెంకటస్వామి, చింటూ, గణేష్, అక్షయ్, మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగా అభిమానులు పాల్గొన్నారు.

# ప్రతీ సమస్యకూ ఇదేనా పరిష్కారం?

- ఒక వైద్యుడి కల్పనాచాతుర్యం
- అనువంశిక ఆయుర్వేద వైద్యులు రామడుగు వీరభద్రాచార్య



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి పి సైదులు),ఆగస్టు2:** ఆత్మహత్య ఆలోచనలతో జీవితాన్ని ముగించుకోవాలనుకునే వారికి అనువంశిక ఆయుర్వేద వైద్యులు రామడుగు వీరభద్రాచార్య అనుభవం, సందేశం ఒక స్ఫూర్తిదాయకమైన కథ. అర్ధరాత్రి వేళ ఓ అపరిచితుడి నుండి వచ్చిన ఫోన్ కాల్ ఆయన జీవితంలో ఒక మలుపు.ఆ ఫోన్ కాల్ అందుకున్నప్పుడు, ఆ యువకుడు ఫ్యాన్‌కు లుంగీ కట్టి, ప్రాణాలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నాడు. ఇంటర్నెట్‌లో రామడుగు క్లినిక్ చూసి చివరి ప్రయత్నంగా ఫోన్ చేశానని చెప్పాడు.**ఆ కల్పనాచాతుర్యం:** ప్రాణాన్ని నిలిపిన కథ నిద్రమత్తు వదిలి, ఆందోళనతో వెంటనే తేరుకున్న రామడుగు ఆ యువకుడిని మాటల్లో పెట్టి, తన నిర్ణయాన్ని రేపటికి వాయిదా వేసుకోమని సూచించారు.రేపు ఉదయం తన వద్దకు వస్తే మంచి బహుమతి ఇస్తానని ఆశ కల్పించారు.అంతేకాకుండా ఆ రాత్రి గడపడానికి కొన్ని సూచనలు ఇచ్చారు కళ్ళు మూసుకుని వెయ్యి అంకెలు లెక్కించడం,సినిమా చూడటం,ఇష్టమైన పాటలు వినడం, శ్వాసపై ధ్యాస పెట్టడం వంటివి చేయమన్నారు.తెల్లవారుజామున ఆ యువకుడు రామడుగు వద్దకు వచ్చాడు.జీవితంలో ఓడిపోయా నని, గెలిచే ఆశలు లేవని కన్నీళ్లు పెట్టుకున్నాడు. రామడుగు ఆ యువకుడి మాటలు సానుభూతితో విన్నారు.కొంతసేపు అతని బాధను పంచుకున్న తర్వాత, ఆ యువకుడు రామడుగు లో తన తండ్రిని చూశానని చెప్పి భావోద్వేగానికి గురయ్యాడు.అదే అదనుగా రామడుగు తన కల్పనాచాతుర్యంతో ఆ యువకుడికి ఒక కల్పిత కథను చెప్పారు.**మొదటి అంకం:** మనిషి పుట్టినప్పుడే మరణ తేదీ కూడా నిర్ణయించబడి ఉంటుంది. బలవంతంగా ప్రాణాలు తీసుకుంటే ఆత్మకు స్వర్గంలో, నరకంలో ప్రవేశం ఉండదు. చివరకు ఆత్మ పాడుబడిన బావుల్లో దయ్యమై తిరుగుతూ, చీపురు దెబ్బలు తింటూ అవమానాలు పడుతుంది. **రెండవ అంకం:** మనిషికి 'మరపు' అనేది దేవుడిచ్చిన గొప్ప వరం. శ్మశాన వైరాగ్యం, ప్రసూతి వైరాగ్యం వంటివి తాత్కాలికమే. కాలం గడిచే కొద్దీ మనిషి బాధలను మర్చిపోతాడు. **మూడవ అంకం:** ఆత్మహత్య చేసుకున్న తర్వాత ఆరు నెలల్లోనే భార్య పుట్టింటికి వెళ్తుంది. తండ్రి ఒత్తిడితో పిల్లల భవిష్యత్తు కోసం రెండో పెళ్లికి సిద్ధపడుతుంది. **నాలుగవ అంకం:** దయ్యమై తిరుగుతున్న ఆత్మ తన భార్యను చూడాలని వెళ్తే, ఆమె కొత్త భర్తతో సినిమా చూస్తూ కనిపిస్తుంది. పిల్లలు రోడ్డున పడి భిక్షాటన చేస్తూ కనిపిస్తారు. కొత్త భర్త పిల్లలను స్వీకరించక పోవడంతో వారి పరిస్థితి అలా తయారవుతుంది.ఈ కథ విన్న యువకుడు తన భవిష్యత్తు ఎలా ఉండబోతుందో కళ్ళకు కట్టినట్లు చూశానని, ఇక "చచ్చినా చావనని" చెబుతూ జీవితంపై కొత్త ఆశతో ముందుకు సాగాడు. ఆ రోజు ఆ యువకుడి జీవితాన్ని కాపాడిన తృప్తితో రామడుగు హాయిగా నిద్రపోయారు.**ఆత్మహత్య:** ఒక తాత్కాలిక పరిష్కారం మాత్రమే ప్రతి సమస్యకు ఆత్మహత్యే పరిష్కారం కాదు. ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచన కేవలం తాత్కాలికమైనదే. కష్టం వచ్చిన ప్రతి ఒక్కరూ ఇదే మార్గాన్ని ఎంచుకోవడం చాలా బాధాకరం. ఆత్మహత్య అనేది వ్యక్తిగతంగానే కాకుండా, కుటుంబానికీ, సమాజానికీ కూడా తీవ్రమైన నష్టాన్ని కలిగిస్తుంది.ఆత్మహత్యకు ప్రధాన కారణం మానసిక బాధ, నిరాశ, నిస్సహాయత. మెదడులోని గబా అనే రసాయనం అసాధారణంగా ఉండటం కూడా ఒక కారణం. అయితే, ఈ సమస్యలకు చికిత్స ఉంది. మానసిక ఆరోగ్య నిపుణులను సంప్రదించడం, కుటుంబ సభ్యులు, స్నేహితులతో మనసులోని బాధలను పంచుకోవడం ద్వారా ఈ ఆలోచనల నుండి బయటపడవచ్చు.**పోరాడి గెలవాలి:** జీవితం ఒక నిరంతర యుద్ధం లాంటిది. పుట్టుక, చావు మన చేతుల్లో లేనివి. వాటి మధ్య ఉన్న జీవితాన్ని మనం సద్వినియోగం చేసుకోవాలి. మన ఆశయాలను, కలను సాధించుకోవడంలోనే జీవిత పరమార్థం ఉంది. ఎప్పుడూ ఒక విషయం గుర్తుంచుకోండి కుదిరితే పరుగెత్తు, లేకపోతే నడువు, అదీ చేతకాకపోతే పాకుతూ పో - శ్రీశ్రీజీవితం జీవించడానికి మాత్రమే, దాన్ని అర్ధాంతరంగా ముగించడానికి కాదు. మనం పోరాడితే గెలవగలము, కానీ ప్రయత్నించకపోతే ఓడిపోతాము. ఆత్మహత్య ఆలోచనలు వచ్చినప్పుడు వెంటనే పెద్దలతో, కుటుంబ సభ్యులతో, స్నేహితులతో పంచుకోండి. అవసరమైతే మానసిక ఆరోగ్య నిపుణుల సహాయం తీసుకోండి. మీరు ఒంటరిగా లేరు. మీకు సహాయం చేయడానికి ఎప్పుడూ ఎవరో ఒకరు ఉంటారు.సమస్యలు తాత్కాలికం, జీవితం శాశ్వతం.

# జాతీయ హరిత ట్రిబ్యునల్ సూచనలు అమలు చేయండి: జిల్లా కలెక్టర్ డా.సత్య శారద



**తొలి అక్షరం/హన్మకొండ ఆగస్టు 02:** జాతీయ హరిత ట్రిబ్యునల్ సూచనలు అమలు చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అధికారులను ఆదేశించారుశనివారం కలెక్టరేట్ జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి లతో కలసి మునిసిపల్, కాలుష్య నియంత్రణ మండలి, సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హరిత గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జిటి) నిబంధనల ప్రకారం కోట చెరువును, శుభ్రం చేయించాలని, ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణపై ఎన్జీటీ ఆదేశించిన విధంగా సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్, లిక్విడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ , బయో హజార్డ్ మేనేజ్మెంట్ లను ప్రాసెసింగ్ చేసి డాక్యుమెంట్ తయారు చేసి అందజేయాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న లెగసీ వ్యర్థాలను టెండర్ ప్రాసెసింగ్ చేయాలని అన్నారు. ఎన్ జీ టి విధి విధానల ప్రకారం 17 ఏకరాల ల్యాండ్ ను రాంపూర్ డంప్ యార్డ్ లో నిర్వహించడంతో పాటు బయో మైనింగ్ పూర్తి చేయడం జరిగిందని, కొనుగోలు చేసిన ల్యాండ్ కు టెండర్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని నియంత్రించడానికి ఎన్ఫోర్స్మెంట్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని బల్దియా కమిషనర్ తెలిపారు.హరిత గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జిటి) నిబంధనలను అమలు చేయాలని, పర్యావరణ పరిరక్షణ కోసం త్వరలో జరిగే వినాయక పండుగ సందర్భంగా మట్టి వినాయక ప్రతిమలను ప్రతిష్టించాలని, అందుకోసం కాలుష్య నియంత్రణ మండలి, పురపాలికల, కార్పొరేషన్ తరపు నుండి ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను అందజేయాలని, నగరంలోని కాలనీ కమిటీలతో సమావేశాలు ఏర్పాటు చేసి కాలుష్యాన్ని అరికట్టడానికి మట్టి వినాయక విగ్రహాలను పూజించెల అవగాహన కలిగించాలని అన్నారు. పాఠశాల విద్యార్థులకు మట్టితో వినాయక ప్రతిమలను తయారు చేసేలా శిక్షణ అందజేసి వాటిని కొనుగోలు చేసేలా చూడాలని కలెక్టర్ అన్నారు. డి ఆర్ ఓ విజయలక్ష్మి, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ. సునీత, బల్దియా సి ఏం హెచ్ ఓ డా రాజారెడ్డి, ఇంచార్జి ఎస్ ఈ మహేందర్ ఏం హెచ్ ఓ డా. రాజేష్, నర్సంపేట, వర్ధన్నపేట మునిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్‌లో ఆర్యవైశ్య స్మశానవాటిక చుట్టూ ఫెన్సింగ్ పనులు ప్రారంభం

**తొలి అక్షరం/హుజూరాబాద్,ఆగస్టు02:** హుజూరాబాద్ పట్టణంలోని ఆర్యవైశ్య హిందూ స్మశానవాటికలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరిగింది. మున్సిపల్ నిధుల నుంచి మంజూరైన రూ.5 లక్షలతో స్మశానవాటిక చుట్టూ ఫినిషింగ్ వైరు ఫెన్సింగ్ ఏర్పాటు చేయనున్నారు. ఈ పనులకు మున్సిపల్ కమిషనర్ కే.సమ్మయ్య శంకుస్థాపన చేసి, నిర్మాణ పనులను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులతో పాటు స్థానిక అధికారులు కూడా పాల్గొన్నారు.స్మశానవాటికను మరింత మెరుగ్గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఈ పనులు చేపట్టినట్లు మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ (అసిస్టెంట్ ఇంజినీర్), ఆర్యవైశ్య సంఘ నాయకులు గందె శ్రీనివాస్, హరి శంకర్, నార్ల రాజేందర్, గర్రెపల్లి శ్రీనివాస్, పూల్లూరి శ్రీకాంత్, కటకం శ్రీనివాస్, నూక శ్రీనివాస్, బల్లు, పున్నం, రేణికుంట్ల సురేష్, నార్ల శ్రీనివాస్, గంగిశెట్టి ప్రభాకర్, యాంసాని శశిధర్, శివనాగుని శ్రీనివాస్, శివనాధుని శ్రీనాథ్, అయిత బిక్షపతి, అయిత సురేందర్ తదితరులు పాల్గొన్నారు.






# ఓజీ నుంచి పవర్‌ఫుల్ సాంగ్ విడుదల

టాలీవుడ్ హీరో పవన్ కల్యాణ్ నటిస్తోన్న తాజా చిత్రం 'ఓజీ'. 'సాహో' ఫేం సుజీత్ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. జపాన్ బ్యాక్‌డ్రాప్‌లో గ్యాంగ్‌స్టర్ కథాంశంతో ఈ సినిమా సిద్ధమవుతుండగా.. ఇప్పటికే వచ్చిన ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ అభిమానులను అలరించాయి ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ నుంచి పవర్‌ఫుల్ సాంగ్ ఓజీ ఫైర్ స్టోర్మ్ ని విడుదల చేశారు మేకర్స్. థమన్ సంగీతం అందించిన ఈ పాటకు థమన్ ఎస్ , నజీరుద్దీన్ భరతరాజ్ , సిలంబరసన్ టిఆర్ (శింబు) , దీపక్ బ్లూ, రాజా కుమారి కలిసి పాడారు.



# అవార్డు గ్రహీతలకు చిరంజీవి శుభాకాంక్షలు

71వ జాతీయ చలనచిత్ర అవార్డుల్లో ఏడు కేటగిరీల్లో తెలుగు సినిమాకు అవార్డులు వరించాయి. బాలకృష్ణ కథానాయకుడిగా, అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందిన 'భగవంత్ కేసరి' చిత్రం 'ఉత్తమ ప్రాంతీయ తెలుగు చలనచిత్రం' అవార్డును గెలుచుకుంది. అలాగే ప్రశాంత్‌వర్మ దర్శకత్వంలో రూపొందిన మైథలాజికల్ సోషియో ఫాంటసీ 'హను-మాన్'.. ఉత్తమ యానిమేషన్ విజువల్ ఎఫెక్ట్స్ విభాగం లో ఉత్తమ చిత్రంగా ఎంపికైంది. 'బేబీ'కి బెస్ట్ స్క్రీన్‌ప్లే, బెస్ట్ సింగింగ్ అవార్డులు దక్కాయి. ఉత్తమ బాలనటి కేటగిరిలో 'గాంధీతాత చెట్టు-' సినిమా నుంచి సుకృతివేణి అవార్డుకు ఎంపికైంది. తెలుగు చిత్రాలు సత్తా చాటిన నేపథ్యంలో పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈ క్రమంలో మెగాస్టార్ చిరంజీవి తన సోషల్ మీడియాలో జాతీయ అవార్డ్ గ్రహీతలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ పోస్ట్ చేశారు. 'తెలుగు టాలెంట్, తెలుగు సినిమాలు ఈసారి పదికి పైగా విభాగాల్లో అవార్డులు గెలుచుకోవడం చూసి ఎంతో గర్వంగా ఉంది.. ' అంటూ పోస్ట్ లో పేర్కొన్నారు. అలానే బాలయ్య నటించిన భగవంత్ కేసరి చిత్ర బృందానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. అలానే తన పోస్ట్‌లో అవార్డులు గెలుచుకున్న వారికి సంబంధించిన లిస్ట్ కూడా పెట్టారు. తెలుగు సినిమా విజేతలకు ప్రత్యేక అభినందనలు. భారతీయ సినిమాకి ఈ అవార్డులు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తాయని చిరు అన్నారు.

# రజినీ 'కూలీ' ట్రైలర్.. మాస్ తో వేరే లెవెల్!

గత ఏడాది వేట్టయాన్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన రజినీ.. కూలీ మూవీతో ఇప్పుడు రానున్నారు. యంగ్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ డ్రామాలో రజినీకాంత్ దేవా రోల్ లో కనిపించనున్నారు. గోల్డ్ స్మగ్లింగ్ బ్యాక్ డ్రాప్ లో సాగే కథతో తెరకెక్కుతున్న ఆ సినిమాను సన్ పిక్చర్స్ బ్యానర్ పై కళానిధి మారన్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఆగస్టు 14వ తేదీ వరల్డ్ వైడ్ గా పెద్ద ఎత్తున విడుదల చేయనున్నారు. సినిమాలో అగ్రతారలంతా సందడి చేయనున్నారు. రజినీతో పాటు అన్ని ఇండస్ట్రీస్ కు చెందిన ప్రముఖ నటులు కనిపించనున్నారు. టాలీవుడ్ కింగ్ నాగార్జున నెగిటివ్ షేడ్స్ ఉన్న రోల్ లో నటిస్తున్నారు. పూజా హెగ్డే స్పెషల్ సాంగ్ లో చిందులేయనున్నారు. బాలీవుడ్ సూపర్ స్టార్ అమీర్ ఖాన్ కూడా ఒక ముఖ్య పాత్రలో కనిపించనున్నారు. శ్రుతి హాసన్, ఉపేంద్ర, కిషోర్ కుమార్, రెబా మోనికా జాన్, సత్యరాజ్, సాబిన్ సాహిర్, మహేంద్రన్, మోనిషా బ్లెస్సీ వంటి పలువురు నటీనటులు యాక్ట్ చేస్తున్నారు. యంగ్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్ అందిస్తున్నారు. ఇప్పటికే అన్ని పనులు పూర్తి చేసుకున్న కూలీ మూవీ.. సెన్సార్ బోర్డు అధికారుల నుంచి %యా% సర్టిఫికెట్ అందుకుంది. ఇప్పటికే సినిమాపై ఆడియన్స్ లో భారీ అంచనాలు నెలకొన్నాయి. మేకర్స్




రిలీజ్ చేసిన ప్రమోషనల్ కంటెంట్ తో సినిమా పక్కాగా హిట్ అవుతుందని అంతా ఫిక్స్ అయ్యారు. అదే సమయంలో ఇప్పుడు మేకర్స్ ట్రైలర్ ను రిలీజ్ చేశారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రైలర్ దూసుకుపోతూ.. అందరినీ ఆకట్టుకుని సందడి చేస్తోంది. ఒకడు పుట్టగా.. ఎవడి చేతిలో చావాలనేది తలపై రాసి పెట్టి ఉంటది అంటూ నాగార్జున వాయిస్ ఓవర్ తో ట్రైలర్ స్టార్ట్ అయింది. ఆ తర్వాత శ్రుతి హాసన్, నాగార్జున, సాబిన్ సాహిర్, సత్యరాజ్ ను మేకర్స్ పరిచయం చేశారు. అప్పుడు తన మార్క్ నవ్వుతో రజినీ పవర్ ఫుల్ గా ఎంట్రీ ఇచ్చారు. ఆ తర్వాత క్రేజీ డైలాగ్స్ తో అదరగొట్టారు సూపర్ స్టార్.

# చెప్పు తెగుద్ది.. అనసూయ స్ట్రాంగ్ వార్నింగ్



టాలీవుడ్ నటి, యాంకర్ అనసూయ కొందరు యువకులకు అసభ్య కామెంట్లు చేస్తే చెప్పు తెగుద్ది అంటూ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లా మార్కపూరంలోని ఓ షాపింగ్‌మాల్ ఓపెనింగ్‌లో భాగంగా అక్కడికి వెళ్లిన అనసూయని కొందరు ఆకతాయిలు కామెంట్లు- చేయడం మొదలుపెట్టారు. దీంతో అనసూయ వారికి గట్టిగా వార్నింగ్ ఇచ్చింది. చెప్పు తెగుద్ది.. మీ ఇంట్లో అమ్మ, చెల్లి, భార్య కుటుంబసభ్యులను ఇలాగే కామెంట్లు- చేస్తే ఊరుకుంటారా. పెద్దవాళ్లకి మర్యాద ఇవ్వడం మీ ఇంట్లో నేర్పలేదా అంటూ అనసూయ ఆగ్రహం వ్యక్తం చేసింది. కాగా ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది.



# బ్లాక్ అండ్ వైట్ అవుట్ ఫిట్.. సామ్ క్రేజీ లుక్

స్టార్ హీరోయిన్ సమంత గురించి నిత్యం ఏదో ఒక చర్చ నడుస్తూనే ఉంటుందన్న విషయం తెలిసిందే. సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్ గా ఉండే అమ్మడు.. తరచూ తన లైఫ్‌కు సంబంధించిన అప్డేట్లు షేర్ చేసుకుంటూ ఉంటారు. తన ఫ్యాన్స్ తో టచ్ లో ఉంటారు. కొత్త కొత్త పిక్స్ షేర్ చేస్తూ సామ్ సందడి వేరే లెవెల్ అనే చెప్పాలి. అదే సమయంలో ఆమె ఎక్కడ కనిపించినా.. అందుకు సంబంధించిన వీడియోస్ ఎప్పుడూ నెట్టింట ట్రెండ్ అవుతూనే ఉంటాయి. ఓ రేంజ్ లో చక్కర్లు కొడుతుంటాయి. ఫ్యాన్స్ ను ఆకర్షిస్తూ అలరిస్తుంటాయి. ఇప్పుడు మరో వీడియో అందరినీ ఆకట్టుకుంటోంది. ముంబైలోని బాంద్రా ఏరియాలో సామ్ కనిపించిన విజువల్స్ వైరల్ అవుతున్నాయి. చేతిలో కాపర్ బాటిల్, ఒక ఫైల్ తో హడావుడిగా కనిపించారు సామ్. ఆ తర్వాత వెంటనే కారు ఎక్కి వెళ్లిపోయారు. ఆ సమయంలో బ్లాక్ అండ్ వైట్ అవుట్ ఫిట్ లో ఉన్న సమంత.. హెయిర్ లీవ్ చేసి క్రేజీ లుక్ లో ఉన్నారు. దీంతో మేడమ్ సూపర్ అంటూ ఫ్యాన్స్ కామెంట్స్ పెడుతున్నారు. కిర్రాక్ లుక్ సామ్ అంటూ నెటిజన్లు కొనియాడుతున్నారు. వింటేజ్ సామ్ ఈజ్ బ్యాక్ అంటూ కొందరు అభిమానులు సందడి చేస్తున్నారు. అదే సమయంలో ఇప్పుడు సమంత.. పలు ప్రాజెక్టులతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. రీసెంట్ గా నిర్మాతగా డెబ్యూ మూవీ శుభంతో సందడి చేశారు. ఫస్ట్ మూవీతో పాస్ అయిన ఆమె.. సినిమాలో క్యామియో రోల్ లో కనిపించి మెప్పించారని చెప్పడంలో డౌట్ అక్కర్లేదు.

# నన్ను వాళ్ళు నాలుగైదుసార్లు ఆడిషన్స్ ఇచ్చినా రిజెక్ట్ చేసారు



అక్కినేని అందగాడు ఏఎన్నార్ కి ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఫాలోయింగ్ గురించి తెలిసినదే. అక్కినేని జాతీయ అవార్డులను ప్రతియేటా దేశంలోని ప్రతిభావంతులకు అందజేస్తున్నారు. ఇప్పటికే పలువురు బాలీవుడ్ తారలు ఈ పురస్కారాలను అందుకున్నారు. ఏఎన్నార్ చివరి చిత్రం %-%మనం%-%లో ఆయన నటన ఎప్పటికీ హృదయాలలో నిలిచిపోయింది. కెరీర్‌లో ఎన్నో బ్లాక్ బస్టర్ హిట్స్ అందించిన లెజెండరీ నటుడు ఏఎన్నార్ వారసత్వాన్ని నిలబెడుతూ, కింగ్ నాగార్జున పరిశ్రమ అగ్ర నటుడిగా, నిర్మాతగా చక్రం తిప్పుతున్నారు. అయితే దిగ్గజ నటులు ఏఎన్నార్, నాగార్జున అండదండలు తనకు ఉన్నా కానీ, సుమంత్ కెరీర్ పరంగా చాలా ఒడిదుడుకులు ఎదుర్కొన్నాడు. అక్కినేని ఫ్యామిలీ నుంచి నటవారసుడిగా ప్రవేశించినా ఆశించిన స్థాయి దక్కలేదు. ఇదిలా ఉంటే అతడు కంబ్యాక్ కోసం ఇప్పటికీ సిన్సియర్‌గా ప్రయత్నిస్తూనే ఉన్నాడు. ఇటీవలే %-%అనగనగ%-% అనే చిత్రంలో సుమంత్ నటించాడు. ఈ మూవీ అతడికి నటుడిగా మంచి పేరును తెచ్చిపెట్టింది. ఇక ఇదే హుషారులో అతడు బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటించి సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నాడు. తాజా ఇంటర్వ్యూలో సుమంత్ ఇరుగు పొరుగు భాషల్లో అవకాశాల గురించి కూడా ప్రస్థావించాడు. అయితే తాను బాలీవుడ్ లో ఆడిషన్స్ ఇచ్చినా రిజెక్ట్ అయ్యానని సుమంత్ నిజాయితీగా చెప్పారు. నాలుగైదుసార్లు ఆడిషన్స్ ఇచ్చానని అయినా తిరస్కరణకు గురయ్యానని అన్నాడు. హిందీ భాషపై పట్టు లేకపోవడం వల్లనే రిజెక్ట్ అయ్యానని భావిస్తున్నట్టు తెలిపారు. అలాగే సినీనేపథ్యం ఉండటం వల్ల తేలిగ్గా అవకాశాలు దక్కించుకుంటాము కానీ, అవన్నీ ఒక దశ వరకే. ఆ తర్వాత నటులుగా నిరూపించుకోవాల్సి ఉంటుందని సుమంత్ అన్నారు.